
Truth of News

RNI NO : APTEL/25/A0239

# సూర్య వాస్తవం

http://www.suryavastavam.in

చీఫ్ ఎడిటర్: మొఘల్ ఇర్షాద్ బేగ్




IRS PUBLICATIONS
irspublications12@gmail.com

సంపుటి: 01 | చిత్తూరు | సంచిక : 75 | మంగళవారం 12 ఆగస్టు 2025 | పేజీలు : 6 | వెల రూ.6.50

Circulated from Hyderabad, Vishakapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Anantapuram, kadapa, kurnool, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bengalore, Mumbai, New Delhi

## లోక్‌సభ, రాజ్యసభల్లో
# చెరో రెండు బిల్లులు ఆమోదం

### - ప్రతిపక్షం లేకుండానే ఆమోదించుకున్న ప్రభుత్వం

**న్యూఢిల్లీ - సూర్య వాస్తవం, ఆగస్టు 11**



బీహార్‌లో ఎస్ఐఆర్‌కు వ్యతిరేకంగా పార్లమెంట్ ఉభయ సభల్లో సోమవారం కూడా ప్రతిపక్షాల ఆందోళన కొనసాగింది. ఉభయ సభలు ప్రారంభమైన కొద్దిసేపటికే వాయిదా పడ్డాయి. అనంతరం ప్రతిపక్ష ఎంపిలు ఎన్నికల సంఘం కార్యాలయానికి ప్రదర్శన చేపట్టడం, ప్రతిపక్ష ఎంపిలు అరెస్టు కావడంతో తిరిగి ప్రారంభమైన ఉభయ సభల్లో ప్రతిపక్షాలు లేకుండానే చెరో రెండు బిల్లులను ప్రభుత్వం ఆమోదించుకుంది. ఇందులో కీలకమైన నేషనల్ డోపింగ్ బిల్లు, ఆదాయపు పన్ను బిల్లులు ఉన్నాయి.

సోమవారం లోక్‌సభను స్పీకర్ ఓంబిర్లా ప్రారంభిస్తూ ప్రశ్నోత్తరాలు నిర్వహించేందుకు ప్రయత్నించారు. ప్రతిపక్ష ఎంపిలు

- మిగతా 2లో..

# ఓట్ల చోరీపై భగ్గుమన్న ప్రతిపక్షాలు

- ఢిల్లీ వీధుల్లో ఎంపిల పోరుబాట
- ఈసీ కార్యాలయానికి ఇండియా ఫోరం ర్యాలీ
- 300 మంది ఎంపిల అరెస్ట్
- స్పృహ కోల్పోయిన ఇద్దరు ఎంపీలు





**న్యూఢిల్లీ - సూర్య వాస్తవం, ఆగస్టు 11**


ఓట్ల చోరీపై ప్రతిపక్షం భగ్గుమంది. ఆధారాలు చూపుతున్నా స్పందించని ఎన్నికల కమిషన్ తీరుపై తీవ్ర స్థాయి లో ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇండియా ఫోరం నేతృ త్వంలో వివిధ పార్టీలకు చెందిన 300 మంది ఎంపిలు సోమవారం ఢిల్లీ వీధుల్లో పోరుబాట పట్టారు. ప్రజా స్వామ్యాన్ని పరిరక్షించాలని డిమాండ్ చేస్తూ పార్లమెంటు నుండి ఎన్నికల కమిషన్ కార్యాలయానికి మార్చ్ చేపట్టారు. అయితే, వీరి ఆందోళనపై కేంద్ర ప్రభుత్వం ఉక్కుపాదం మోపింది. పెద్ద సంఖ్యలో పోలీసులను మోహరించింది. ఎక్కడికక్కడ బారికేడ్లను ఏర్పాటు చేసింది. ఎంపిల ఆందోళనకు అనుమతి లేదంటూ అరెస్టుల పర్వానికి దిగింది. దీంతో పార్లమెంటు పరిసర ప్రాంతాల్లో

- మిగతా 2లో..

## శాంతియుత
# పరిష్కారానికి సహకరిస్తాం

### - ఉక్రెయిన్ అధ్యక్షుడితో మోడీ ఫోన్ సంభాషణ

**న్యూఢిల్లీ - సూర్య వాస్తవం, ఆగస్టు 11**



రష్యా - ఉక్రెయిన్ యుద్ధం విషయంలో శాంతియుత, త్వరిత పరిష్కారానికి అవసరమైన సహకారాన్ని అందించడానికి భారతదేశం కట్టుబడి ఉందని ప్రధానమంత్రి నరేంద్రమోడీ తెలిపారు. సోమవారం ఆయన ఉక్రెయిన్ అధ్యక్షుడు వ్లోదిమిర్ జెలెన్‌స్కీతో ఫోన్‌లో మాట్లాడారు.

2లో

## లోయలో పడిన భక్తుల వాహనం..
# ఏడుగురు మహిళలు మృతి

- కుందేశ్వర్ శివాలయానికి వెళ్తుండగా జరిగిన ప్రమాదం
- దాదాపు 35 మందికి గాయాలు, పలువురి పరిస్థితి విషమం
- మృతుల కుటుంబాలకు ప్రధాని మోదీ రూ. 2 లక్షల పరిహారం ప్రకటన



**పూణే- సూర్య వాస్తవం, ఆగస్టు 11**

మహారాష్ట్రలో సోమవారం ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. భక్తులతో వెళ్తున్న ఒక పికప్ ట్రక్కు అదుపుతప్పి లోయలో పడటంతో ఏడుగురు మహిళలు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. ఈ దుర్ఘటనలో చిన్నారులతో సహా పలువురు తీవ్రంగా గాయపడ్డారు.

వివరాల్లోకి వెళితే.. పుణె జిల్లాలోని ఖేడ్ తాలూకా పరిధిలో ఉన్న పాపల్‌వాడి గ్రామానికి చెందిన పలువురు భక్తులు కుందేశ్వర్ శివాలయంలో దర్శనం కోసం పికప్ ట్రక్కులో బయలుదేరారు.

- మిగతా 2లో..



# ఏపీలో లిక్కర్ స్కామ్...

- కీలక ఆధారాలతో రెండో ఛార్జ్ షీట్ దాఖలు చేసిన సిట్
- ముగ్గురు నిందితుల పాత్రపై ఆధారాలను పొందుపరిచిన సిట్
- ధనుంజయ్ రెడ్డి అడుగడుగునా జోక్యం చేసుకున్నారని వెల్లడి
- గత జులై 19న తొలి ఛార్జ్ షీట్ దాఖలు చేసిన సిట్

**అమరావతి - సూర్య వాస్తవం, ఆగస్టు 11**

ఏపీ లిక్కర్ స్కామ్ కేసులో సిట్ దూకుడు పెంచింది. తాజాగా ఏసీబీ కోర్టులో 200 పేజీలతో కూడిన రెండో ఛార్జ్ షీట్ ను దాఖలు చేసింది. ఈ ఛార్జ్ షీట్ లో ముగ్గురు నిందితుల పాత్రపై కీలక ఆధారాలను సిట్ పొందుపరిచింది. బాలాజీ గోవిందప్ప,

- మిగతా 2లో..



## గాజాలో ఐదుగురు
# జర్నలిస్టుల హత్య

### - ఇజ్రాయిల్ ఘాతుకం

**టెల్ అవీవ్ - సూర్య వాస్తవం, ఆగస్టు 11**


గాజాలో ఇజ్రాయిల్ మారణహోమాన్ని ప్రపంచానికి తెలుపుతున్న జర్నలిస్టులను లక్ష్యంగా చేసుకుని నెతన్యాహు సైన్యం ఆదివారం రాత్రి కాల్పులకు తెగబడింది. గాజాలోని అల్ షీఫా హాస్పటల్ ప్రదాన ద్వారం వెలుపల ఉన్న టెంట్‌పై జరిపిన కాల్పుల్లో ఐదుగురు ఆల్ జజీరా జర్నలిస్టులు అనాస్ అల్ షరీఫ్ (ప్రముఖ రిపోర్టర్). మహాద్ క్రిఖే (కరస్పాండెంట్ ), ఇబ్రహిం జహెర్

- మిగతా 2లో..

- మౌలిక సదుపాయాల ప్రాజెక్టులపై సీఎం చంద్రబాబు సమీక్ష
- ఏపీ లాజిస్టిక్స్ కార్పొరేషన్‌ను త్వరితగతిన ఏర్పాటు చేయాలని ఆదేశం
- కుప్పం, అమరావతి సహా నాలుగు కొత్త విమానాశ్రయాల పనులు ప్రారంభించాలని సూచన
- పోర్టులను రాష్ట్రానికి ఆర్థిక వనరులుగా మార్చడమే లక్ష్యమని స్పష్టీకరణ
- మత్స్యకారులకు ఇబ్బంది లేకుండా హార్బర్ల అప్‌గ్రేడ్‌పై దృష్టి పెట్టాలని దిశానిర్దేశం

## ఏపీలో లాజిస్టిక్స్ కార్పొరేషన్
# ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్..

**అమరావతి- సూర్య వాస్తవం, ఆగస్టు 11**




ఏపీ సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా సీఎం చంద్రబాబు కీలక ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్రంలోని కీలకమైన పోర్టులు, ఫిషింగ్ హార్బర్ల మొదటి దశ పనులను త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు ఊతమిచ్చేలా ఈ మౌలిక సదుపాయాల ప్రాజెక్టులను వేగవంతం చేయాలని, వాటిని రాష్ట్రానికి ఆర్థిక వనరులుగా మార్చాలని ఆయన సూచించారు. సోమవారం ఉండవల్లిలోని తన క్యాంపు కార్యాలయంలో పోర్టులు, మౌలిక సదుపాయాల ప్రాజెక్టులపై నిర్వహించిన సమీక్షా సమావేశంలో చంద్రబాబు ఈ మేరకు దిశానిర్దేశం చేశారు. రాష్ట్రంలో రవాణా, సరఫరా వ్యవస్థలను మరింత పటిష్ఠం

- మిగతా 2లో..

సూర్య వాస్తవం దినపత్రికలోని మరిన్ని వార్తల కోసం సంప్రదించండి

# ఆ ఉత్తర్వులు రద్దు చేయాలి

### - మంత్రి లోకేష్‌కు విద్యార్థి సంఘాల లేఖ

**అమరావతి - సూర్య వాస్తవం, ఆగస్టు 11**



పాఠశాల విద్యాశాఖ, జూనియర్ కళాశాలల ఆవరణలోకి విద్యార్థి సంఘాల అనుమతి నిరాకరిస్తూ ఇచ్చిన ఉత్తర్వులను రద్దు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని విద్యార్థి సంఘాలు కోరాయి. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌కు ఆయా సంఘాల నాయకులు కె ప్రసన్నకుమార్ (ఎస్ఎఫ్ఐ),

- మిగతా 2లో..

## మోదీ ఓట్ల దొంగ...కాబట్టే
# మౌనంగా ఉన్నారు

- ఓట్ చోర్ క్యాంపెయిన్‌ను ప్రతి ఇంటికి చేరుస్తామన్న షర్మిల - నకిలీ ఓటర్ల జాబితా ఎందుకు తారుమారయిందని ప్రశ్న - బీజేపీ చేతిలో ఈసీ కీలుబొమ్మగా మారిందని విమర్శ



2లో

## లోక్‌సభ, రాజ్యసభల్లో
# చెరో రెండు బిల్లులు ఆమోదం

(మొదటిపేజీ తరువాయి)

ప్లకార్డులు పట్టుకుని వెల్‌లోకి దూసుకెళ్లి ఆందోళన చేపట్టారు. ఎస్ఐఆర్‌ను వెనక్కి తీసుకోవాలని, ఓటు చోరీ ఆపాలని పెద్దపెట్టున నినాదాలు చేశారు. దీంతో సభలో గందరగోళం నెలకొంది. వెంటనే సభను మధ్యాహ్నం 2 గంటలకు వాయిదా వేశారు. రాజ్యసభలోనూ ఇదే పరిస్థితి నెలకొంది. డిప్యూటీ చైర్మన్ హరివంశ్ సభ్యులు అత్యవసర అంశాలను చర్చించాలని రూల్ 267 కింద ఇచ్చిన 29 నోటీసులను తిరస్కరించారు. పార్లమెంట్ ఉభయ సభలు వాయిదా పడిన తరువాత ప్రతిపక్ష ఇండియా బ్లాక్ ఎంపిలు ఎన్నికల సంఘం కార్యాలయానికి ర్యాలీ చేపట్టారు. మార్గమధ్యంలోనే వీరిని ఢిల్లీ పోలీసులు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. తిరిగి మధ్యాహ్నం రెండు గంటలకు ఉభయ సభలు ప్రారంభమయ్యాయి. అరెస్టయిన ప్రతిపక్ష ఎంపిలు విడుదల కాకపోవడంతో వారు సభకు హాజరుకాలేదు. దీంతో ప్రతిపక్ష ఎంపిలు లేకుండా సభను నిర్వహించారు. లోక్‌సభలో కేంద్ర మంత్రి మన్‌సుఖ్ మాండవీయా ప్రవేశపెట్టిన జాతీయ స్పోర్ట్స్ గవర్నెన్స్ బిల్లు, నేషనల్ యాంటీ డోపింగ్ సవరణ బిల్లులను ఆమోదించారు. అనంతరం ఆదాయపు పన్ను బిల్లును కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టారు.

ఈ బిల్లును కూడా ఆమోదించుకున్నారు. ఈలోపు ప్రతిపక్ష సభ్యులు విడుదలై సభకు చేరుకున్నారు. అనంతరం సభలో ఆందోళన కొనసాగించారు. వెంటనే సభను మంగళవారానికి వాయిదా వేశారు. రాజ్యసభలో కేంద్ర మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్ ప్రవేశపెట్టిన గోవా అసెంబ్లీలో కొన్ని షెడ్యూల్డ్ తెగలకు (ఎస్‌టి) రిజర్వేషన్లు కల్పించే బిల్లు, కేంద్ర మంత్రి సర్బానంద సోనోవాల్ ప్రవేశపెట్టిన మర్చంట్ షిప్పింగ్ బిల్లు ఆమోదించారు.

**ఒకే దేశం, ఒకే ఎన్నిక జెపిసి భేటీ**

'ఒకే దేశం ఒకే ఎన్నిక'పై జెపిసి చైర్‌పర్సన్ పిపి చౌదరి అధ్యక్షతన జాయింట్ పార్లమెంటరీ కమిటీ సమావేశం పార్లమెంట్ అనెక్స్ భవనంలో జరిగింది. హర్యానా సెంట్రల్ యూనివర్శిటీ ప్రొఫెసర్ సుష్మా యాదవ్, మాజీ రాజ్యసభ సభ్యుడు డాక్టర్ వినరు సహస్రబుద్ధే, ప్రొఫెసర్ షీలా రారు, రాష్ట్రీయ సమాజ్ విజ్ఞాన పరిషత్, గౌహతి యూనివర్శిటీ ప్రొఫెసర్ నాని గోపాల్ మహంతతో సహా నిపుణులు సమావేశానికి హాజరయ్యారు.

## శాంతియుత
# పరిష్కారానికి సహకరిస్తాం

(మొదటిపేజీ తరువాయి)

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ మధ్య రష్యా – ఉక్రెయిన్ యుద్ధంపై శిఖరాగ్ర సమావేశానికి ముందు ఈ సంభాషణ జరగడం విశేషం. ఈ అంశంపై ప్రధాని సోషల్ మీడియాలో పోస్టు చేశారు. "అధ్యక్షుడు జెలెన్స్కీతో మాట్లాడడం, ఇటీవలి పరిణామాలపై ఆయన అభిప్రాయాలను తెలుసుకోవడం సంతోషంగా ఉంది. సంఘర్షణకు త్వరిత, శాంతియుత పరిష్కారం అవసరమనే భారతదేశం యొక్క స్థిరమైన అభిప్రాయాన్ని నేను వ్యక్తం చేశాను. ఈ విషయంలో భారతదేశం అవసరమైన సహకారాన్ని అందించడానికి కట్టుబడి ఉంది. ఉక్రెయిన్‌తో ద్వైపాక్షిక సంబంధాలను మరింత బలోపేతం చేయడానికి కూడా కట్టుబడి ఉంది," అని నరేంద్రమోడీ తెలిపారు. ఉక్రెయిన్‌కు సంబంధించిన అన్ని అంశాలు తమ దేశ భాగస్వామ్యంతోనే నిర్ణయించబడాలని, ఇతర పద్ధతులు ఫలితాలనివ్వవని జెలెన్ స్కీ ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు. రష్యా నుంచి చమురు దిగుమతులను పరిమితం చేసుకోవడం ద్వారా ఒత్తిడి తేవాలని ఆయన ప్రధాని మోడీని కోరారు.

## గాజాలో ఐదుగురు
# జర్నలిస్టుల హత్య

(మొదటిపేజీ తరువాయి)

(కెమెరామెన్), మహ్మద్ నౌఫాల్ (కెమెరామెన్), మొమెన్ అలీవా (అసిస్టెంట్) మరణించారు. వీరితోపాటు ఫ్రిలాన్స్ జర్నలిస్ట్ మహ్మద్ అల్ ఖల్దితో పాటు మరో నలుగురు తీవ్రంగా గాయపడ్డారని విఠౌట్ బోర్డర్స్ సంస్థ తెలిపింది. ఇజ్రాయిల్ ఈ దాడిని అధికారికంగా అంగీకరించింది. దాడిలో మరణించిన అన్సాల్ షరీఫ్‌కు హమాస్‌తో సంబంధముందని, ఉగ్రవాదని ఆరోపించింది. ఆల్ జజీరా యాజమాన్యం ఈ హత్యాకాండని ఖండించింది. ఇది గొంతు నొక్కే ప్రయత్నం, మీడియా స్వేచ్ఛపై ప్రణాళికాబద్ధమైన దాడి అని విమర్శించింది. 22 నెలలుగా గాజాలో జరుగుతున్న ఊచకోతను తమ జర్నలిస్టులు వెలుగులోకి తీసుకువస్తున్నారని. అక్టోబర్ 2023 నుండి ఇప్పటివరకు 269 మంది జర్నలిస్టులు మరణించారని, ఇందులో ఎక్కువమంది పాలస్తీనియన్లే అని పేర్కొంది.

## ఏపీలో లాజిస్టిక్స్ కార్పొరేషన్
# ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్..

(మొదటిపేజీ తరువాయి)

చేసేందుకు ఏపీ లాజిస్టిక్స్ కార్పొరేషన్‌ను త్వరితగతిన ఏర్పాటు చేయాలని చంద్రబాబు అధికారులను ఆదేశించారు. పోర్టులు, విమానాశ్రయాలు, రహదారులను అనుసంధానిస్తూ సమగ్ర ప్రణాళికతో ముందుకు సాగాలని సూచించారు. దీని ద్వారా లాజిస్టిక్స్ ఖర్చులు తగ్గించి, ఎగుమతి సామర్థ్యాన్ని పెంచవచ్చని ఆయన అభిప్రాయపడ్డారు.

పోర్టులు, పారిశ్రామిక ప్రాంతాలకు అనుసంధానం మెరుగుపరిచేందుకు, ట్రాఫిక్ అవసరాలకు అనుగుణంగా పీపీపీ పద్ధతిలో రహదారుల విస్తరణ చేపట్టాలని అధికారులకు తెలిపారు. స్థానిక మత్స్యకారుల ప్రయోజనాలకు ఎలాంటి భంగం కలగకుండా, కొన్ని ఫిషింగ్ హార్బర్లను మైనర్ పోర్టులుగా అప్‌గ్రేడ్ చేసే అవకాశాలను పరిశీలించాలని సీఎం కోరారు. మచిలీపట్నం, రామాయపట్నం, మూలపేట, కాకినాడ గేట్‌వే పోర్టులతో పాటు, జువ్వలదిన్నె, నిజాంపట్నం, మచిలీపట్నం, ఉప్పాడ ఫిషింగ్ హార్బర్ల తొలి దశ పనులను గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు.

# ఏపీలో లిక్కర్ స్కామ్...

(మొదటిపేజీ తరువాయి)

ఐఏఎస్ ధనుంజయ్ రెడ్డి, ఓఎస్డీ కృష్ణమోహన్ రెడ్డి పాత్రలను వివరించింది. ఈ ముగ్గురి కాల్ డేటా రికార్డు, గూగుల్ టేకౌట్, ల్యాప్ టాప్ లోని వివరాలను ఛార్జ్ షీట్ లో సిట్ అధికారులు పొందుపరిచారు. లిక్కర్ పాలసీ రూపకల్పనలో ధనుంజయ్ రెడ్డి అడుగడుగునా జోక్యం చేసుకున్నారని తెలిపారు. ముడుపులు ఎవరెవరి వద్ద నుంచి ఎంత తీసుకున్నారు? ఎవరెవరికి ఎంత చేరింది? అనే వివరాలను కూడా పేర్కొన్నారు. విజయసాయిరెడ్డి, మిథున్ రెడ్డిలతో ఈ ముగ్గురు ఫోన్‌లో మాట్లాడిన వివరాలను కూడా సేకరించి నట్టు తెలిపారు. లిక్కర్ సిండికేట్ సమావేశాలకు ధనుంజయ్ రెడ్డి పలుమార్లు హాజరయినట్టు గూగుల్ టేకౌట్ సాక్ష్యాలను అటాచ్ చేశారు. బినామీ పేర్లతో పెట్టుబడులు కూడా పెట్టారని సిట్ అధికారులు తేల్చారు. గత జులై 19న 305 పేజీలతో సిట్ అధికారులు తొలి ఛార్జ్ షీట్ దాఖలు చేసిన విషయం తెలిసిందే.

# ఓట్ల చోరీపై భగ్గుమన్న ప్రతిపక్షాలు

(మొదటిపేజీ తరువాయి)

తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. ఈ సందర్భంగా ఎంపిలు చేసిన నినాదాలతో ఆ ప్రాంతం మార్మోగింది. ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలని, ఓట్ల చోరీ ఆపాలని ఎస్ఐఆర్‌ను వెనక్కి తీసుకోవాలని ఒకరికి ఒక ఓటు మాత్రమే ఉండాలని ఎంపిలు నినదించారు. అరెస్టుల సందర్భంగా జరిగిన తొక్కిసలాటలో ఇద్దరు ఎంపిలు స్పృహ తప్పారు. దీంతో పోలీసుల తీరుపై రాహుల్ గాంధీతో పాటు పలువురు నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఓట్ల చోరీపై ప్రతిపక్ష ఎంపిలు పోరుబాట పట్టారు. ఇండియా ఫోరం నేతృత్వంలో వివిధ పార్టీలకు చెందిన 300 మంది ఎంపీలు పార్లమెంటు నుండి ఎన్నికల కమిషన్ కార్యాలయానికి మార్చ్ చేపట్టారు. వీరి ఆందోళనకు అనుమతి లేదంటూ పోలీసులు ఎంపిలను అడ్డుకున్నారు. వారిని అరెస్టు చేసి వివిధ పోలీసు స్టేషన్లకు పోలీసులు తరలించి, ఆ తరువాత విడుదల చేశారు. ఎంపిల మార్చ్ సోమవారం ఉదయం 11.30 గంటలకు పార్లమెంట్ మకరద్వారం వద్ద ప్రదర్శన ప్రారంభమైంది. ఓట్ల చోరీ ఆపాలి, ఎస్ఐఆర్ వెనక్కి తీసుకోవాలన్న నినాదాలు చేస్తూ ఎంపిలు కదిలారు. ఎస్ఐఆర్‌కు వ్యతిరేకంగా ప్లకార్డులు, బ్యానర్లు ప్రదర్శించారు. "ఎస్ఐఆర్ ప్లస్ ఓట్ తెఫ్ట్ ఈక్వల్ టు మర్డర్ ఆఫ్ డెమొక్రసీ" అని బ్యానర్లపై రాశారు. ర్యాలీ టాన్స్‌పోర్టు భవన్ వద్దకు ప్రదర్శన వచ్చేసరికి ముందుగానే ఏర్పాటు చేసిన మూడంచెల బారికేడ్లతో ఎంపిలను ఢిల్లీ పోలీసులు అడ్డుకున్నారు. అయితే ఎంపిలు ముందుకు సాగేందుకు ప్రయత్నించారు. పోలీసులు అడ్డుకోవడంతో ఉద్రిక్తత చోటు చేసింది. అఖిలేష్ యాదవ్ తొలుత మూడంచెల బారికేడ్లను ముందకు దూకగా, ఆ తరువాత మహిళ ఎంపిలు మహువా మొయిత్రా, సుస్మితా దేవ్, సంజనా జాతవ్, జ్యోతిమని, ఇతర ఎంపిలు బారికేడ్లు దూకి ముందుకు సాగారు. వెంటనే పిటిఐ భవన్ వద్ద పోలీసులు ఎంపిలు అడ్డుకున్నారు. 30 మంది ఎన్నికల కమిషన్ కార్యాలయానికి వెళ్లవచ్చని ప్రదర్శన చేస్తున్న ఎంపిలకు ఢిల్లీ పోలీసు డిసిపి దేవేష్ కుమార్ మహలా తెలిపారు. ప్రతిపక్ష ఎంపిలు దీనికి అంగీకరించలేదు. అందరం ఎన్నికల కమిషన్ కార్యాలయం వరకు వెళ్తామని అక్కడి నుంచి 30 మంది ఎంపిలు లోపలకి వెళ్తారని ప్రతిపక్ష ఎంపిలు తేల్చి చెప్పారు. తమను ఎన్నికల కమిషన్ కార్యాలయం వరకు అనుమ తించాలని కోరారు. దీనికి పోలీసులు ససేమిరా అనడంతో ఎంపిలు తమ ప్రదర్శనను ముందుకు కొనసాగించారు.

దీంతో పోలీసులు అడ్డుకోవడంతో రోడ్డుపైనే



ఎంపిలంతా ఆందోళనకు దిగారు. ప్రతిపక్ష నేతలు రాహుల్‌గాంధీ, మల్లికార్జున్ ఖర్గే, ఎంపి ప్రియాంక గాంధీ, ఎన్‌సిపి నేత శరద్ పవర్, ఎంపి సుప్రియా సూలే, ఎస్‌పి ఎంపిలు అఖిలేష్ యాదవ్, డింపుల్ యాదవ్, రాంగోపాల్ యాదవ్, డిఎంకె ఎంపిలు తిరుచ్చి శివ, టిఆర్ బాలు, సిపిఎం ఎంపిలు జాన్ బ్రిట్టాస్, వి.శివదాసన్, అమ్రారామ్, రాధాకృష్ణన్, సిపిఐ ఎంపి సంతోష్ కుమార్, ఆర్‌జెడి ఎంపిలు మీసా భారతి, మనోజ్ కుమార్ ఝా, శివసేన ఎంపిలు సంజరు రౌత్, ప్రియాంక చతుర్వేది, ఆప్ ఎంపి సంజరు సింగ్, టిఎంసి ఎంపిలు డెరిక్ ఓబ్రెయిన్, మహువా మొయిత్రి, జెఎంఎం ఎంపి మహువా మాంఝీ తదితర 300 మంది ఎంపిలను పోలీసులు అరెస్టు చేసి, బస్సుల్లో ఎక్కించి పార్లమెంట్ స్ట్రీట్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

**స్పృహ కోల్పోయిన ఎంపిలు**

అరెస్టుల సందర్భంగా చోటుచేసుకున్న తోపులాటలో ఇద్దరు ఎంపిలు స్పృహ కోల్పోయారు. స్పృహ కోల్పోయిన టిఎంసి ఎంపి మిథాలీ బాగ్‌కు లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ, సిపిఎం రాజ్యసభ పక్షనేత జాన్ బ్రిట్టాస్, ఇతరులు సహాయం చేశారు. స్పృహ కోల్పోయిన మరో కాంగ్రెస్ ఎంపి సంజన జాతవ్‌ను ఆర్ఎంఎల్ ఆసుపత్రికి తీసుకువచ్చారు.

**రాజ్యాంగ రక్షణ కోసమే : రాహుల్‌గాంధీ**

'ఈ పోరాటం రాజకీయం కోసం కాదు. ఇది ప్రజాస్వామ్యం, రాజ్యాంగం, ఓటు హక్కు రక్షణ కోసం చేస్తున్న పోరాటం . దేశంలో ఒక మనిషికి ఓకే ఓటు ఉండాలని మేం చెబుతు న్నాం. దీనికోసం మేం ఐక్యంగా పోరాడుతాం. ఓట్ల చోరీ 'బెంగళూరులోనే



కాదు, అనేక ఇతర నియోజకవర్గాలలో కూడా జరిగింది. ఎన్నికల సంఘం, మోడీ ప్రభుత్వం కుమ్మక్కయ్యాయి.'

**ప్రజాస్వామ్యానికి దెబ్బ :జాన్ బ్రిట్టాస్, సిపిఎం ఎంపి**

ఓటర్ల జాబితా సవరణలు, ఓట్ల చోరీ అంశాలు ప్రజాస్వామ్యాన్ని దెబ్బతీస్తాయి. బీహార్‌లో ఓటర్ల జాబితాల సవరణ పేరుతో లక్షలాది అసలైన ఓటర్లను జాబితా నుంచి తొలగి స్తున్నారు. దీనివల్ల ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడుతుంది.

**రాజ్యాంగాన్ని అణగదొక్కడానికి కుట్ర : ఖర్గే**

రాజ్యాంగాన్ని అణగదొక్కడానికి బిజెపి చేస్తున్న కుట్రను ఇండియా బ్లాక్ పార్టీలు బహిర్గతం చేస్తాయని రాజ్యసభ ప్రతిపక్ష నేత మల్లికార్జున ఖర్గే అన్నారు. అసలు ఎన్నికల కమిషన్ దగ్గరికి వెళితే, ఈ ప్రభుత్వానికి ఇబ్బంది ఏంటని ప్రశ్నించారు.

**ఎంపిలు టెర్రరిస్టులా? : సంజయ్ రౌత్**

శివసేన ఎంపి సంజయ్ రౌత్ మాట్లాడుతూ ఎంపిలు టెర్రరిస్టులా అని ప్రశ్నించారు. ప్రజలు ఎన్నుకున్న ప్రజా ప్రతినిధులు నిరసన చేయడానికి కూడా ఇన్ని ఆంక్షలు ఎందుకని ప్రశ్నించారు. ఎంపిల అరెస్టు 'ప్రభుత్వ కుట్ర'లో భాగమని అన్నారు. "ప్రభుత్వం పార్లమెంట్ జరగాలని కోరుకోవడం లేదు. ఇది ప్రభుత్వ కుట్ర, వారు మమ్మల్ని ఇసిఐని కలవడానికి అనుమతించలేదు. మేము ఎన్నికైన ప్రతినిధులం, మేము వారి సమయం అడిగాం. కానీ మమ్మల్ని అదుపులోకి తీసుకున్నారు" అని విమర్శించారు.

**ఎంపిలను కలవడానికి ఎందుకు భయపడుతున్నారు? : మీసా భారతి**

ఎంపిలను కలవడానికి ఎన్నికల కమిషన్ ఎందుకు భయపడుతోందని ఆర్‌జెడి ఎంపి మీసా భారతి ప్రశ్నించారు. "ప్రతిపక్షాలు ఎన్నికల కమిషన్‌కు మార్చ్ నిర్వహించి, వివరాలన్నీ తెలియజేసే ప్రయత్నం చేస్తాయని అందరికీ తెలుసు. ఎంపిల పట్ల ఎలా దురుసుగా ప్రవర్తించారో మీరు చూడవచ్చు ఎన్నికల కమిషన్ ఎవరి ఒత్తిడితో పనిచేస్తోంది? ఎంపిలను కలవడానికి వారు ఎందుకు భయ పడుతున్నారు?" అని అన్నారు.

## లోయలో పడిన భక్తుల వాహనం..
# ఏడుగురు మహిళలు మృతి

(మొదటిపేజీ తరువాయి)

ఘాట్ రోడ్డులో ప్రయాణిస్తుండగా వాహనం అకస్మాత్తుగా అదుపుతప్పి బోల్తా పడింది. అనంతరం దాదాపు 25 నుంచి 30 అడుగుల లోతైన లోయలోకి దూసుకెళ్లింది. ఈ ఘటనలో ఏడుగురు మహిళా భక్తులు దుర్మరణం పాలయ్యారు. ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు హుటాహుటిన ఘటనాస్థలికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. సమాచారం అందుకున్న పోలీసులు, అత్యవసర సేవల బృందాలు అక్కడకు చేరుకుని క్షతగాత్రులను పైత్‌లోని గ్రామీణ ఆసుపత్రితో పాటు సమీపంలోని ఇతర వైద్యశాలలకు తరలించాయి. ఈ ప్రమాదంలో సుమారు 25 నుంచి 35 మంది వరకు గాయపడినట్లు పింప్రి-చించ్‌వాడ్ డీసీపీ శివాజీ పవార్ తెలిపారు. గాయపడిన వారిలో మహిళలు, చిన్నారులు ఉన్నారని, కొందరి పరిస్థితి విషమంగా ఉందని ఆయన వివరించారు.

**ప్రధాని మోదీ దిగ్భ్రాంతి, పరిహారం ప్రకటన**

పుణె ప్రమాదంపై ప్రధాని నరేంద్ర మోదీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ మేరకు ప్రధాని కార్యాలయం (పీఎంఓ) ఒక ప్రకటన విడుదల చేసింది. ప్రధానమంత్రి జాతీయ సహాయ నిధి (పీఎంఎన్‌ఆర్‌ఎఫ్) నుంచి మృతుల కుటుంబాలకు రూ. 2 లక్షల చొప్పున, గాయపడిన వారికి రూ. 50 వేల చొప్పున ఎక్స్ గ్రేషియా అందిస్తామని ప్రకటించారు. ఈ ఘటనపై ఖేడ్ పోలీసులు కేసు నమోదు చేసి, ప్రమాదానికి గల కారణాలపై దర్యాప్తు చేస్తున్నారు.

# ఆ ఉత్తర్వులు రద్దు చేయాలి

(మొదటిపేజీ తరువాయి)

బందెల నాసర్‌జి (ఎఐఎస్ఎఫ్), ఎం వినోద్ (పిడిఎస్‌యు), ఎ సురేష్ (పిడిఎస్ఒ), ఎస్ కిరణ్‌కుమార్ (పిడిఎస్‌యు), ఇ మహేష్ (ఎఐడిఎస్ఒ) సోమవారం లేఖ రాశారు. రాజకీయ పార్టీలు విద్యాసంస్థల ఆవరణలోకి రాకూడదనే నిర్ణయం తమకు కూడా ఆమోదయోగ్యమైందని తెలిపారు. రాజకీయ పార్టీలు, ఇతర సంస్థలను విద్యార్థి సంఘాలతో పోల్చడం సరికాదని, ఇది పూర్తిగా విద్యార్థుల హక్కులను హరించినట్లే అవుతుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. విద్యార్థి సంఘాలు ప్రభుత్వ విద్యా సంస్థల్లో చదువుతున్న విద్యార్థుల సమస్యలపై నిత్యం పనిచేస్తూ అనేక సదస్సులు నిర్వహిస్తున్నాయని వివరించారు. విద్యార్థుల్లో పెరుగుతున్న మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా విస్తృత ప్రచారం చేస్తున్నాయని, అటువంటి సంఘాలకు అనుమతులు నిరాకరించడం రాజ్యాంగ మౌలిక సూత్రాలకు వ్యతిరేకమని పేర్కొన్నారు. కార్పొరేట్, ప్రైవేట్ విద్యాసంస్థల ఫీజుల పేరుతో, పుస్తకాలు, వివిధ రకాల పేర్లతో విద్యార్థులు, తల్లిదండ్రుల నుంచి దోచుకుంటున్న వాటిని తాము నిలువరిస్తున్నామని తెలిపారు. ఈ ఉత్తర్వులను అడ్డుపెట్టుకుని కార్పొరేట్ విద్యాసంస్థలు విద్యార్థి సంఘాలకు అనుమతులు నిరాకరిస్తున్నాయని పేర్కొన్నారు. తద్వారా విద్యా వ్యాపారాన్ని మరింతగా చేసుకోవచ్చునని తెలిపారు. ఈ ఉత్తర్వులు పరోక్షంగా విద్యా వ్యాపారాన్ని ప్రోత్సహించేలా ఉన్నాయని పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో విద్యార్థి సంఘాలు పోరాటాలను ప్రోత్సహించడంతోపాటు అండగా ఉంటానని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. అధికారంలోకి వచ్చాక నిబంధనలు విధించడం సరికాదన్నారు. పాఠశాల విద్యాశాఖ, ఇంటర్మీడియట్ బోర్డులు ఇచ్చిన ఉత్తర్వులను వెంటనే వెనక్కి తీసుకునేలా కృషి చేయాలని కోరారు.

## మోదీ ఓట్ల దొంగ...కాబట్టే
# మౌనంగా ఉన్నారు

**అమరావతి – సూర్య వాస్తవం, ఆగస్టు 11**

బీజేపీ, ఈసీకి వ్యతిరేకంగా'ఓట్ చోర్ క్యాంపెయిన్'ను కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ప్రారంభించిన సంగతి తెలిసిందే. ఏపీలో సైతం ఈ కార్యక్రమాన్ని ప్రతి గడపకు చేరుస్తామని ఏపీ కాంగ్రెస్ చీఫ్ వైఎస్ షర్మిల తెలిపారు. ఓట్ల దొంగ మోదీ తీరును, బీజేపీ కోసం అధికార దుర్వినియోగం చేసిన ఎన్నికల కమి షన్ వైఖరిని ఎండగడతామని చెప్పారు. ప్రజా స్వామ్యమే ఈసీకి ముఖ్యమని భావిస్తే... రాహుల్ గాంధీ లేవ నెత్తిన సందేహాలకు బదులివ్వాలని డిమాండ్ చేశారు. నకిలీ ఓటర్ల జాబితా ఎందుకు తారుమా రయిందని షర్మిల ప్రశ్నించారు. డిజిటల్ ఓటర్ జాబి తాను ఎందుకు ఇవ్వడం లేదని మండిపడ్డారు. ప్రతిపక్ష నేతలను ఎందుకు బెదిరిస్తున్నారని ప్రశ్నించారు. బీజేపీకి ఎన్నికల సంఘం ఏజెంట్ గా మారిందా? అని నిలదీశారు. దొడ్డిదారిలో గెలుపు కోసం ఎన్నికల కమిషన్ నే బీజేపీ కలుషితం చేసిందని షర్మిల మండిపడ్డారు. స్వతంత్ర వ్యవస్థ అయిన ఈసీ బీజేపీ చేతిలో కీలుబొమ్మగా మారిందని, ఆర్ఎస్ఎస్ లాంటి అనుబంధ సంస్థల జాబితాలో చేరిందని విమ ర్శించారు. మోదీ ఓట్ల దొంగ కాబట్టే మౌనంగా ఉంటున్నారని అన్నారు.

## సంపాదకీయం

# ఈసీ వర్సెస్ రాహుల్ గాంధీ




దాల్ మే కాలా అని భారత ఎన్నికల కమిషన్ (ఈసీఐ) వ్యవహా ర శైలిని, పనితీరును కాంగ్రెస్ అగ్రనాయకుడు రాహుల్ గాంధీ తప్పుబడుతున్నారు. భారతీయ జనతా పార్టీకి లబ్ధి చేకూరే విధంగా గత కొద్ది సంవత్సరాలుగా ఈసీఐ ఎన్నికల నిర్వహణలో అవకతవకలకు పాల్పడుతున్నదని రాహుల్ ఆరోపణ. గత లోక్‌సభ, మహారాష్ట్ర, హర్యా నా అసెంబ్లీ ఎన్నికల తర్వాత రాహుల్ తరచుగా ఈసీఐని వేలెత్తి చూపుతున్నారు.కాంగ్రెస్ ఎంపీ, లోక్ సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ ఎన్నికల సంఘాన్ని టార్గెట్ చేస్తూ కర్నాటకలో ఓట్ల చోరీపై చేసిన ఆరోపణలు దేశవ్యాప్తంగా కలకలం రేపుతున్నాయి. ఇప్పటికే రాహుల్ గాంధీ ఆరోపణలపై మండిపడుతున్న ఎన్నికల సంఘం.. ఆయన్ను తన ఆరోపణలపై ప్రమాణం చేసి వివరాలు ఇవ్వాలని, లేదంటే దేశానికి క్షమాపణలు చెప్పాలంటూ ఉరుముతోంది. అయితే రాహుల్ స్పందించకపోవడంతో తానే స్వయంగా ఫ్యాక్ట్ చేసి వివరాలను విడుదల చేస్తోంది. ఇదే క్రమంలో రాహుల్ గాంధీ తాజాగా చేసిన ఓట్ల చోరీ ఆరోపణల్లో ఒకటైన బెంగళూరు వృద్ధురాలి ఓట్ల నమోదుపై ఇవాళ ఈసీ ఫ్యాక్ట్ చెక్ విడుదల చేసింది. శకునా రాణి అనే 70 ఏళ్ల మహిళ తొలిసారి ఓటు నమోదు చేసుకుందని, ఫామ్ 6ను దుర్వినియోగం చేసి ఒకే నెలలో రెండు ఓట్లు నమోదు చేయించుకుందని రాహుల్ గాంధీ ఆరోపించారు. దీనిపై స్పందించిన ఎన్నికల సంఘం.. రాహుల్ ఆరోపణల్ని తోసిపుచ్చింది. తమ విచారణలో శకున్ రాణి రాహుల్ గాంధీ చెప్పినట్లు రెండుసార్లు కాదు, ఒక్కసారి మాత్రమే ఓటు వేసిందని తేలినట్లు ఈసీ పేర్కొంది. బెంగళూరులో ప్రజెంటేషన్ సందర్భంగా లోక్ సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ.. శకున్ రాణి ఓటరు గుర్తింపు కార్డును వాడి రెండు ఓట్లు వేశారని, పోలింగ్ బూత్ అధికారి చేసినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న టిక్ మార్కులు ఉన్న పత్రాన్ని చూపించారని ఆరోపించారు. అయితే, ఎన్నికల కమిషన్ తన 5 పాయింట్ల సమాధానంలో రాహుల్ చూపించిన పత్రం పోలింగ్ అధికారి జారీ చేసింది కాదని తేల్చేసిందిఆయన ఆరోపణలతో ఎన్నికల నిర్వహణ తీరుపై దేశ ప్రజల కున్న విశ్వాసం ప్రశ్నార్థకంగా మారింది. బెంగళూరు సెంట్రల్ లోక్‌సభ నియోజకవర్గం మహదేవపుర సెగ్మెంట్ ఎన్నికల జాబితాలో వున్న అవకతవకలను రాహుల్ రెండ్రోజుల క్రితం విలేకరులకు వివరించారు. 2024 ఎన్నికల్లో మిగతా సెగ్మెంట్ల కంటే మహదేవపురలో బీజేపీకి అనూహ్యం గా ఎక్కువ ఓట్లు పోలయ్యాయి.ఒక గది ఉన్న ఇంటిలో పదుల సంఖ్యలో ఓటర్ల నమోదు, ఒకే ఓటరు పేరు పలుమార్లు నమోదు కావడం, ఓటర్ల ఫొటో లేకుండా, చిరునామా లేకుండా ఓటరు జాబితా తయారు చేయ డం డీకే ఓటరు పేరు పలు బూత్‌లలో దర్శనమీయడం వంటి అవకతవకల్ని రాహుల్ ఓటరు జాబితాను ముందుంచి ఎత్తిచూపారు. పోలింగ్ అధికారి ఇచ్చిన రికార్డుల ప్రకారం శకున్ రాణి రెండుసార్లు ఓటు వేసినట్లు మీరు చెప్పారని ఈసీ గుర్తుచేసింది. అయితే తమ అధికారులు నిర్వహించిన ప్రాథమిక విచారణలో మీరు ప్రజెంటేషన్‌లో చూపించిన టిక్ మార్క్ చేసిన పత్రం పోలింగ్ అధికారి జారీ చేసిన పత్రం కాదని తేలినట్లు ఈసీ ఫ్యాక్ట్ చెక్ లో పేర్కొంది. దీనిపై రాహుల్ గాంధీకి సంబంధిత పత్రాలు ఇవ్వాలని నోటీసు పంపినట్లు ఈసీ తెలిపింది. వీటి ఆధారంగా శకున్ రాణి లేదా మరెవరైనా రెండుసార్లు ఓటు వేశారో లేదో సమగ్ర విచారణ చేపట్టవచ్చని స్పష్టం చేసింది. రాహుల్ గాంధీ తన పార్టీ డిజిటల్ ఓటరు జాబితా, ఓటింగ్ బూత్ సీసీటీవీ ఫుటేజ్ ను ఈసీ నుంచి కోరామని, కానీ వారు ఆ సమాచారం ఇవ్వలేదని ఆరోపించారు. దీంతో తాము స్వంత దర్యాప్తు చేసామని, సమాచార హక్కు పిటిషన్లు దాఖలు చేసిన వివరాలు తీసుకున్నట్లు తెలిపారు. అందులో లభించిన ఆధారాలతో ఈసీ, బీజేపీ ఓట్లు దొంగిలించాయని ఆరోపించారు.మిగతా రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో కూడా ఇదే పద్ధతిలో ఎన్నికల కమిషన్ బీజేపీకి ప్రయోజనం చేకూర్చిందని, 2024 లోక్‌సభ ఎన్నికల్లోనూ ఇదే విధంగా ఈసీఐ వ్యవహరించి తక్కువ మెజారిటీతోనైనా, బీజేపీ గట్టెక్కేలా చేసిందని రాహుల్ ఆరోపణ.ఓటర్ల జాబితాలో అక్రమాలు, ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషీన్లలో తప్పులు వెరసి, భారత ప్రజాస్వామ్య వ్యవస్థకే మచ్చతెచ్చేలా ఈసీఐ వ్యవహరించిందనే తీవ్ర ఆరోపణను ఆయన ముందుకు తెచ్చారు. బీహార్‌లో ఈసీఐ చేపట్టిన ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ ఇప్పటికే వివాదాస్పదమైన నేపథ్యంలో రాహుల్ చేసిన విమర్శలు చర్చనీ యాంశంగా మారాయి. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఓటింగ్ సమయం గడువుకు కొద్దిముందుగా ఓటర్లు బారులుతీరడం, అసలు మూడు దఫాలుగా ఎన్నికలు నిర్వహించడం బీజేపీకి ప్రయోజనం చేకూర్చేందుకేనని రాహుల్ వాదన. దీనిపై తీవ్రంగా స్పందించిన ఈసీఐ, ఆధారాలలో అఫిడవిట్ దాఖలు చేయాలని కోరింది. రాహుల్ చేసిన ఆరోపణల్లో పసలేదని ఈసీఐ బలంగా చెప్పే ప్రయత్నం చేస్తున్నది.ఈసీఐ అడిగినట్టుగా అఫిడవిట్ దాఖలు చేసినా, దానిపై సంతకం చేసేందుకు రాహుల్ భయపడుతు న్నారని ఇప్పుడు ఈసీఐ పరోక్షంగా ఆ ఆరోపణలు తప్పుల తడక అని చెప్పే ప్రయత్నమూ చేస్తున్నది.రాజ్యాంగ సంస్థలపై దాడి చేయడం రాహుల్‌కు మామూలేనని, ఇదీ దానిలో భాగమేనని బీజేపీ మంత్రులు, నాయకులు వెనువెంటనే స్పందించారు. కాంగ్రెస్ గెలిస్తే ప్రజాస్వామ్యం పరిఢవిల్లినట్టుగా, బీజేపీ గెలిస్తే ప్రజాస్వామ్యానికి విఘాతం కలిగినట్లుగా రాహుల్ మాట్లాడుతుంటారని బీజేపీ నాయకులు కొట్టిపారేస్తున్నారు.

# 30 ఏళ్ల తర్వాత పులివెందుల ఉపఎన్నిక

**కడప - సూర్య వాస్తవం**

వైఎస్ఆర్ కడప జిల్లాల్లోని పులివెందుల గ్రామీణ, ఒంటిమిట్ట జడ్పీటీసీ స్థానాల ఉప ఎన్నికలు అసెంబ్లీని తలపిస్తున్నాయి. అధికార టీడీపీ , వైఎస్ఆర్సీపీలు ప్రతిష్ఠాత్మకంగా తీసుకోవడంతో హైటెన్షన్ నెలకుంది. ఆగస్టు 12న పోలింగ్ జరగనుండగా.. ఆదివారం సాయంత్రం 5 గంటలతో ప్రచారానికి తెరపడనుంది. దీంతో తెరవెనుక రాజకీయాలు జోరుగా సాగుతున్నాయి. గడచిన మూడు దశాబ్దాల్లో పులివెందుల జెడ్పీటీసీ సీటుకు ఒకసారి మాత్రమే ఎన్నికలు జరిగాయి. 1995, 2006, 2013, 2021లో ఎన్నిక ఏకగ్రీవమైంది. చివరిగా 2001లో మాత్రమే ఎన్నిక జరగడం గమనార్హం. ప్రస్తుతం జరుగుతోన్న ఎన్నికలతో ఏకగ్రీవాలకు తెరపడింది. ఈ స్థానం వైఎస్ఆర్సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సొంతగడ్డ కావడంతో ఆ పార్టీకి సవాల్‌గా మారింది.పోలింగ్‌కు సమయం దగ్గరపడుతుండటంతో ప్రలోభాలకు తెరలేచింది. ఇరు పార్టీలూ బేరసారాలకు తెరతీసినట్టు తెలుస్తోంది. ఒక్కో ఓటుకు రూ.10 వేలు ఇవ్వడానికి సిద్దమైనట్లు సమాచారం. పులివెందుల, ఒంటిమిట్ట సిట్టింగ్ స్థానాలు గతంలో వైఎస్ఆర్సీపీవే. అధికార, ప్రతిపక్షాల పోటాపోటీ ప్రచారాలతో రాజకీయ వాతావరణం వేడెక్కింది. దీంతో అప్రమత్తమైన పోలీసులు.. ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా చర్యలు చేపట్టారు. భారీ ఎత్తున భద్రతను ఏర్పాటుచేసి.. నిరంతరం డేగ కళ్లతో నిఘా ఉంచారు.ముఖ్యంగా పులివెందులలో పరిస్థితిని నిశితంగా గమనిస్తున్నారు. పులివెందుల మున్సిపాల్టీలో కలిసిన గ్రామాలు మినహా మిగతా ఐదు ఎంపీటీసీ స్థానాల పరిధిలో ఉప-ఎన్నిక జరుగుతోంది. ఇక్కడ కూటమి అభ్యర్థిగా లతా రెడ్డి.. వైఎస్ఆర్సీపీ నుంచి తుమ్మల హేమంత్ రెడ్డి బరిలో ఉండగా.. 10,601 మంది తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. ఇక, ఒంటిమిట్టలో తొమ్మిది ఎంపీటీసీ స్థానాల పరిధిలోని 24,606 మంది ఓటేయనున్నారు. ఈ ఉప-ఎన్నికలో పలువురు స్వతంత్ర అభ్యర్థులు పోటీలో ఉన్నారు. వారి భద్రతపై అనుమానాలు వ్యక్తం చేయడంతో పోలీసులు వారికి రక్షణ కల్పిస్తున్నారు.కాగా, అధికార పార్టీకి పోలీసులు, అధికారులు కొమ్ముకాస్తున్నారని వైసీపీ ఆరోపిస్తోంది. పోలింగ్ బూత్‌లను మార్చేశారని,




గ్రామాల్లో ఓటర్ స్లిప్పులను పంపిణీ చేయలేదని ఆరోపణలు చేస్తోంది. దీనిపై ఆ పార్టీకి చెందిన నేతలు విజయవాడలో ఆందోళనకు దిగారు. రాష్ట్ర ఎన్నికల కమిషనర్ ఆఫీసు ఎదుట ధర్నా నిర్వహించి, ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అలాగే, డీజీపీ కార్యాలయానికి కూడా వెళ్లి దీనిపై ఫిర్యాదు చేశారు.

### పులివెందుల ఎన్నిక బాయ్ కాట్ చేస్తారా

వైసీపీ అధినేత వైఎస్ జగన్ సంచలన నిర్ణయం తీసుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈరోజు రేపట్లో పార్టీ తన నిర్ణయాన్ని వెల్లడించే అవకాశముందని తెలిసింది. పులివెందుల జడ్పీటీసీ ఉప ఎన్నిక ఈ నెల 12వ తేదీన జరగనుంది. ఎన్నికల ప్రచారానికి తెరపడనుంది. పులివెందుల జడ్పీటీసీ ఉప ఎన్నికను ఇటు టీడీపీ, అటు వైసీపీ ప్రతిష్టాత్మకంగా తీసుకున్నాయి. కడప జిల్లాలో రెండు చోట్ల ఉప ఎన్నికలు జరుగుతున్నాయి. ఒకటి పులివెందుల కాగా, మరొకటి ఒంటిమిట్ట జడ్పీటీసీ ఎన్నిక. పులివెందుల నియోజకవర్గం జగన్ సొంత నియోజకవర్గం కావడంతో అక్కడ పాగా వేయాలని టీడీపీ తీవ్రంగా ప్రయత్నిస్తుంది. అలాగే తమ స్థానాన్ని నిలబెట్టుకోవాలని వైసీపీ కూడా అంతే స్థాయిలో శ్రమిస్తుంది. రెండు పార్టీలతో పాటు స్వతంత్ర అభ్యర్థులు కూడా బరిలో ఉన్నారు. పులివెందుల నుంచి వైసీపీ అభ్యర్థిగా దివంగత మహేశ్వర్ రెడ్డి కుమారుడు బరిలో ఉండగా, టీడీపీ అభ్యర్థిగా మాజీ ఎమ్మెల్సీ బీటెక్ రవి సతీమణి పోటీలో ఉన్నారు. ప్రచారం ఇరు పార్టీలో జోరుగా కొనసాగిస్తున్నాయి. టీడీపీ నుంచి మంత్రులు, ఎమ్మెల్యేలు ఈ ఎన్నికను ప్రతిష్టాత్మకంగా తీసుకుని ప్రచారంలో పాల్గొంటున్నారు. వైసీపీ నుంచి అవినాష్ రెడ్డి, సతీష్ రెడ్డితో పాటు మాజీ ఎమ్మెల్యేలు కూడా తమకు శక్తికి మించి గెలుపొందేందుకు పోరాడుతున్నారు. అయితే అధికార బలం ఉపయోగించి టీడీపీ తమపై అక్రమ కేసులు పెడుతుందని, తమ నాయకులను కొట్టి తమపైనే కేసులు పెడుతుందని వైసీపీ నేతలు ఆరోపిస్తున్నారు.. కానీ అదే సమయంలో ఎన్నిక సజావుగా జరిగేందుకు రాష్ట్ర ఎన్నికల కమిషన్ అన్ని చర్యలు తీసుకుంటుందని, అందులో ప్రభుత్వ జోక్యం ఉండదని టీడీపీ నేతలు అంటున్నారు. అయితే అనేక గ్రామాల్లో పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయకపోవడంపై వైసీపీ అభ్యంతరం తెలుపుతుంది. మొత్తం 10 వేలకు పైగా ఉన్న ఓటర్లలో దాదాపు చాలా ఓటర్లు నాలుగు కిలోమీటర్ల దూరంలో పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేయడాన్ని తప్పుపడుతుంది. ఎన్నికల కమిషన్ ను కూడా కలిసింది. కేవలం రిగ్గింగ్ చేసుకోవడానికే ఇటువంటి చర్యలకు అధికార పార్టీ పాల్పడుతుందని వైసీపీ ఆరోపిస్తుంది. ఎన్నికల కమిషన్ ను కలిసినా అదే గ్రామంలో పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని కోరినా స్పందిచడం లేదని వైసీపీ నేతలు అంటున్నారు. పులివెందుల ఉప ఎన్నిక బరి నుంచి వైసీపీ తప్పుకుంటుందన్న ప్రచారం జరుగుతుంది. ఎన్నికలు జరగడానికి అంటే ఈ నెల 12వ తేదీన పోలింగ్ కావడంతో ముందుగానే ఎన్నికను బాయ్ కాట్ చేయాలన్న నిర్ణయానికి వైసీపీ నేతలు వచ్చినట్లు వైసీపీ వర్గాల నుంచి అందుతున్న సమాచారాన్ని బట్టి తెలుస్తోంది. ఎందుకంటే సహజంగా అధికార పార్టీ అన్ని రకాలుగా తమపై ఆధిపత్యం ప్రదర్శించే అవకాశముంటుందని, పోలీసులు, ఎన్నికల అధికారులు అధికార పార్టీకే సహకరించే అవకాశాలున్న పరిస్థితుల్లో తాము ఎన్నిక నుంచి తప్పుకుంటున్నట్లు చెప్పేందుకు వైసీపీ నేతలు సిద్ధమవుతున్నారు. అప్పుడు ఎన్నిక జరిగినా తాము పోటీ చేయలేదని చెప్పుకోవడానికి అవకాశం దక్కుతుందన్నది వారి ఆలోచన. జగన్ పరువు కూడా నిలబడుతుందని బాయ్ కాట్ ఆలోచన చేస్తున్నట్లు తెలిసింది. మరి ఏం జరుగుతుందన్నది చూడాలి.

# అమరావతిపైనే ఆశలు...



**విజయవాడ - సూర్య వాస్తవం**

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తన పాత ఫార్ములతోనే ఈసారి కూడా ముందుకు వెళుతున్నారు. 2014 ఎన్నికల్లో ఏ ఫార్ములాతో అయితే వెళ్లారో అదే ఫార్ములాను ఈసారి కూడా ఫాలో అవుతున్నారు. ముఖ్యంగా అమరావతి రాజధాని నిర్మాణంతో పాటు పోలవరం ప్రాజెక్టు నిర్మాణ పనులు పూర్తి చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నారు. 2027 నాటికల్లా పోలవరం ప్రాజెక్టు నుంచి నీరు అందిస్తామని చంద్రబాబు నాయుడు పదే పదే చెబుతున్నారు. అలాగే రాజధాని అమరావతి నిర్మాణ పనులు కూడా ప్రారంభమయ్యాయి. దీనికి మూడేళ్లు గడువు పెట్టారు. అంటే 2028వ సంవత్సరం నాటికి మొదటి దశ అమరావతి నిర్మాణ పనులు పూర్తి చేసే లక్ష్యాన్నిఅధికారులకు నిర్దేశించారు.అమరావతి రాజధాని నిర్మాణం మొదటి దశ నిర్మాణ పనులు పూర్తయితే కొంత హైప్ వస్తుందని భావిస్తున్నారు. భారీభవనాలతో పాటు అక్కడ అధికారుల నివాసాలకు సంబంధించిన పనులు కూడా పూర్తవుతాయి. ఈ నిర్మాణాలు పూర్తయితే అమరావతి ప్రాంతంలో రియల్ ఎస్టేట్ వ్యాపారం ఊపందుకుంటుందన్న భావన అధికార పార్టీ నేతల్లో ఉంది. అయితే రాజధాని నిర్మాణ పనులకు సంబంధించి కాంట్రాక్టు పొందిన సంస్థలు భవన నిర్మాణ కార్మికులకుగా ఇతర రాష్ట్రాలకు చెందిన వారిని ఉపయోగించడం కొంత విమర్శలకు దారి తీస్తుంది. ఇక్కడ జరుగుతున్న పనుల్లో ఏపీకి చెందిన భవన నిర్మాణ కార్మికులను వినియోగించు కోవాలన్న డిమాండ్ వినపడుతుంది.పోలవరం ప్రాజెక్టు పనులు కూడా ప్రస్తుతం ఎనభై శాతం పూర్తయ్యాయని నీటిపారుదల శాఖ అధికారులు చెబుతున్నారు. 2027 నాటికిపనులు పూర్తి చేసి ఖరీఫ్ సీజన్ కు సాగు నీరు అందించగలిగితే చాలా వరకూ ప్రభుత్వం సక్సెస్ అయినట్లే. ముఖ్యంగా రైతులు ప్రయోజనం పొంది కూటమి ప్రభుత్వానికి అండగా నిలబడే అవకాశముందని అంటున్నారు. నీటి పారుదల శాఖ అధికారులతో పాటు కాంట్రాక్టు సంస్థల యాజమాన్యాలకు కూడా హెచ్చరించారు. ఎట్టి పరిస్థితుల్లో పనులు పూర్తి చేయడమే కాకుండా రైతులకు సాగు నీరు అందించడంతో పాటుగా కొన్ని ప్రాంతాలకు తాగు నీటి సౌకర్యం కూడా కల్పించాలన్న ఉద్దేశ్యంతో చంద్రబాబు అధికారుల వెంట పడుతున్నారు.కానీ భారీ వర్షాలకు రెండు పనులకు ఆటంకంగా మారు తుందని అధికారులు చెబుతున్నారు. రాజధాని అమరావతిలో ఇంకా వర్షపు నీటిని తోడేందుకు మోటార్లను ముమ్మరంగా వినియో గిస్తున్నారు. పోలవరం ప్రాజెక్టు విషయంలోనూ పోటెత్తుతున్న వరద పనులకు ఆటంకంగా మారే అవకాశాలు కనిపిస్తున్నాయి. దీంతో అనుకున్న లక్ష్యానికి పోలవరం, అమరావతి పనులు పూర్తవుతాయా? లేదా? అన్న సందేహం కొంత అధికార పార్టీ నేతల్లో కనిపిస్తుంది. జమిలి ఎన్నికలు వస్తే ముందుగానే ఎన్నికలు వస్తే ఇక పనులు అసంపూర్తిగా నిలిచిపోతాయేమోనన్న ఆందోళన వ్యక్తమవుతుంది. అందుకే చంద్రబాబుకు వచ్చే ఎన్నికల్లో ఈ ఫార్ములా అనుకూలంగా పనిచేస్తుందా? లేదా? అన్నది కాలమే నిర్ణయిస్తుంది.

# నాలుగేళ్ల ముందే ఎన్నికల వ్యూహాలు

**విజయవాడ - సూర్య వాస్తవం**

వైసీపీ అధినేత వైఎస్ జగన్ కీలక నిర్ణయం తీసుకున్నారా? అంటే అవుననే అంటున్నారు. వచ్చే ఎన్నికల నాటికి నియోజకవర్గాల సంఖ్య పెరగనున్నాయి. ప్రస్తుతమున్న 175 నియోజకవర్గాల నుంచి 225 నియోజకవర్గాలకు అసెంబ్లీ సీట్ల సంఖ్య పెరగనుంది. అయితే ఈసారి ఎన్నికల్లో బలమైన నేతలను బరిలోకి దించేందుకు ఆయన ప్రయత్నిస్తున్నారు. గత ఎన్నికల్లో మాదిరిగా తన ఫొటోను నమ్ముకుని ఎన్నికలకు వెళితే బొక్కా బోర్లాపడతామని ఆయన భావిస్తున్నారు. కేవలం అభ్యర్థుల ఎంపికతోనే విజయం సాధ్యమవుతుందని ఆయనకు సీనియర్ నేతలకు సూచనలు ఇచ్చినట్లు తెలిసింది. దీంతో ఆయన తన నిర్ణయాన్ని పునస్సమీక్షించుకోవడానికి రెడీ అయిపోయినట్లు వార్తలు వస్తున్నాయి.... ఎన్నికలు దగ్గర పడే సమయంలో ఇతర పార్టీల నుంచి నేతల రాక మొదలవుతుంది. సహజంగానే అధికార పార్టీపై ఉన్న అసంతృప్తి నేతలతో పాటు టిక్కెట్ దక్కదని భావించిన వారు కూడా వైసీపీ వైపు చూసే అవకాశాలు లేకపోలేదు. ఎందుకంటే ఆంధ్రప్రదేశ్ లో టీడీపీ లేదా జనసేన, లేకుంటే వైసీపీ తప్ప మరొక ప్రత్యామ్నాయం లేదు. కాంగ్రెస్ పార్టీ ఉన్నప్పటికీ అందులో చేరి ఎవరూ చేతులు కాల్చుకోవడానికి సిద్ధంగా ఉండరు. రాష్ట్ర విభజన జరిగిన తర్వాత కాంగ్రెస్ పార్టీ ఆంధ్రప్రదేశ్ లో దాదాపు మాయమయిపోయింది. నేతలు కొద్దో గొప్పో ఉన్నా పార్టీ సిద్ధాంతాలను నమ్మి ఉన్న వారు కొందరయితే, కేంద్రంలో అధికారంలోకి వస్తే తమకు పదవులు వస్తాయని భావించే వారు మాత్రమే కొనసాగుతున్నారు... అందుకే టీడీపీ, జనసేన, కాంగ్రెస్ పార్టీల నుంచి వచ్చే నేతలను వైసీపీ లో చేర్చుకోవడానికి సిద్ధమవుతున్నారని తెలిసింది. తన జిల్లాల పర్యటనలో స్థానికనాయకత్వానికి కూడా ఈ మేరకు సంకేతాలు అందచేస్తున్నారు. ఇటీవల జరిగిన పలు సమావేశాల్లోనూ నేతలకు కొత్త నేతలు, పార్టీకిఉపయోగపడే వారు, వారి చేరికతో బలం పెరుగుతుందని భావిస్తే ఖచ్చితంగా చేర్చుకునే అవకాశాలను పరిశీలిస్తామని చెప్పారు. అటువంటి నేతల జాబితాను తయారు చేయాలని కూడా ఇటీవల జరిగిన రాష్ట్ర యువజన విభాగం నేతలతో సమావేశమయిన జగన్ ఇదే రకమైన వ్యాఖ్యలు చేశారు. సామాజికవర్గ పరంగా బలమైన నేతలు వస్తే , చేర్చుకోవడానికి సిద్ధమని ప్రకటించారు. అయితే ఇప్పటి వరకూ పార్టీని వీడి వెళ్లిన నేతల విషయంలో మాత్రం జగన్ మనసు మారలేదని తెలిసింది. పార్టీ అధికారాన్ని కోల్పోయిన తర్వాత కొందరు నేతలు పార్టీని వీడి వెళ్లారు. అనేక నియోజకవర్గాల్లో నేతలు తాను గతంలో ప్రాధాన్యత ఇచ్చినప్పటికీ వారు కష్టకాలంలో వదిలేసివెళ్లిపోయారు. కొందరు సీనియర్ నేతలు మాత్రం వారిని కూడా చేర్చుకునే విషయంలో పునరాలోచించాలని సీనియర్ నేతలు కోరగా, అందుకు జగన్ పెద్దగా ఆసక్తి చూపడం లేదని తెలిసింది. పార్టీని వీడి వెళ్లినవారు ఎంత పెద్దవారైనా, బలవంతులైనా, తన బంధువులైనా సరే తిరిగి తన వద్దకు తీసుకు రావద్దని కూడా నేతలకు సూచించినట్లు తెలిసింది. అలా చేస్తే కార్యకర్తలకు తప్పుడు సంకేతాలు ఇచ్చినట్లవుతుందని ఆయన అభిప్రాయపడ్డారు.



# ప్రతి పౌరుడు దేశభక్తిని కలిగి ఉండాలి...

**- దేశభక్తిని చాటి చెప్పేలా హర్‌ఘర్ తిరంగా**
**- ఇన్‌చార్జి జిల్లా కలెక్టర్ శివ్ నారాయన్ శర్మ**






**అనంతపురం కలెక్టరేట్ – సూర్య వాస్తవం, ఆగస్టు 11:** సమాజంలోని ప్రతి పౌరుడు దేశభక్తిని కలిగి ఉండాలని, దేశభక్తిని చాటి చెప్పేలా హర్ ఘర్ తిరంగా కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమని ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ శివ్ నారాయన్ శర్మ తెలిపారు.సోమవారంఉదయంఅనంతపురం మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలోహర్ ఘర్ తిరంగా కార్యక్రమం లోభాగంగా నిర్వహించిన మోటార్ బైక్ ప్రదర్శన ర్యాలీని ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొని జెండా ఊపి ప్రారంభించారు. స్థానిక రోడ్లు, భవనాల శాఖ (ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్) విశ్రాంతి అతిథి గృహం నుండి మోటార్ బైక్ ర్యాలీ బయలుదేరి సప్తగిరి సర్కిల్ మీదుగా టవర్ క్లాక్ వరకు కొనసాగింది. మున్సిపల్ కార్పొరేషన్ ఉద్యోగసిబ్బందితో పాటు వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, ఉద్యోగులు తదితరులు ర్యాలీలో పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అలాగే ఇన్చార్జ్ కలెక్టర్ శివ్ నారాయన్ శర్మ అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ సహార్ కూడా ఎంతో ఉత్సాహంగా మోటర్ బైక్‌లను నడుపుతూ ఆహుతులను ఉత్తేజపరిచారు. ఈ సందర్భంగా కార్య క్రమాన్ని ఉద్దేశించి ఇంచార్జ్ కలెక్టర్ మాట్లాడుతూ 79 వ భారత స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా ఆగస్టు 2 నుండి 15 వరకు దేశవ్యాప్తంగా హర్ ఘర్ తిరంగా కార్యక్రమం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతున్నట్లు తెలిపారు. మన అనంతపురం జిల్లాలో కూడా తిరంగా యాత్ర, తిరంగా సెల్ఫీలు, తదితర తిరంగా ప్రజా చైతన్య కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగానేడు మోటార్ బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగిందన్నారు. ముఖ్యంగా హర్ ఘర్ తిరంగా అనేది తిరంగను ఇంటింటికి చేరతీసేందుకు ప్రజలను ప్రోత్సహించడానికి అలాగే భారత దేశస్వాతంత్రోద్యమ స్ఫూర్తిని నింపడానికి గుర్తుగా ఈ కార్యక్రమాన్ని రూపొందించడం జరిగిందన్నారు. సమా జంలోని ప్రతి ఒక్కరిలో దేశభక్తిని పెంపొందించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అన్నారు. ఇందులో భాగంగా ప్రజలను ఉత్తేజ పరచడంతో పాటు పాఠశాలలు, కళాశాలలో ఉన్న విద్యార్థులకు దేశభక్తి గేయాలు చిత్రలేఖనం, వ్యాస రచన పోటీలు కూడా జరుగుతున్నట్లు తెలిపారు. జిల్లా ప్రభుత్వ యంత్రాంగంలోని వివిధ శాఖల ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగా కార్యక్రమం జరుగు తున్నందున ఈ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ విజయ వంతం చేయాలని ఇన్‌చార్జి జిల్లా కలెక్టర్ శివ్ నారాయన్ శర్మ పిలుపునిచ్చారు. అనంతరం టవర్ క్లాక్ వద్ద హర్ ఘర్ తిరంగా సెల్ఫీ పాయింట్‌లో ఫోటోలు దిగారు. ఈ కార్యక్రమంలో జిల్లా పర్యాటకశాఖ అధికారి జయ కుమార్, ఇంచార్జ్ మున్సిపల్ కమిషనర్ రాజశేఖర్, ఈఈలు షాకీర్, చంద్రశేఖర్, బి.ఎల్. నరసింహ, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ బస్సు ఆపలేదని.. డ్రైవర్‌పై చెయ్యి చేసుకున్న మహిళ

**- డ్రైవర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు**



**అనంతపురం క్రైం – సూర్య వాస్తవం, ఆగస్టు 11:** ఆర్టీసీ బస్సు ఆపలేదని ఓ మహిళ డ్రైవర్‌పై దురుసుగా ప్రవర్తించినట్లు వీడియో ఒకటి వైరల్ అవుతుంది. అసలు వివరాల్లోకి వెళితే....పల్లెవెలుగు బస్సు.. అనంతపురం నుంచి కళ్యాణదుర్గానికి వెళ్తోంది. మార్గమధ్యంలో నడిమివంక వద్ద ప్రయివేట్ ఉద్యోగం చేస్తోన్న సుచరిత అనే ఓ మహిళ బస్సుకు వేచిచూస్తోంది. కానీ, ఆ స్టాప్‌లో బస్సు ఆగకుండా వెళ్లడంతో ఆమె ఆగ్రహం వ్యక్తం చేసింది.ఈ క్రమంలో దాని వెనుకే వస్తోన్న ఓ బైక్‌ను ఎక్కి బస్సు వెంబడించింది. బస్సు ను ఓవర్ టేక్ రోడ్డుకు అడ్డంగా బైక్‌తో నిలబెట్టి ఆపేసింది. అనంతరం డ్రైవర్‌తో వాగ్వాదానికి దిగింది. ఎందుకు ఆపవని గొడవ పెట్టుకుంది. అంతటితో ఆగకుండా అతడిపై చేయికూడా చేసుకుంది. తోటి ప్రయాణికులు వారించినా ఆమె వినిపించు కోలేదు. డ్రైవర్ కాలర్ పట్టుకుని చెంప పగులగొట్టింది. ఈ తతంగాన్ని తోటి ప్రయాణికులు వీడియో తీయడంతో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఆమె దాడిచేయడంతో సహనం కోల్పోయిన డ్రైవర్ చెయిఎత్తి.. మళ్లీ వెనక్కి తగ్గడం.. ఆడదానికి కాబట్టి బతికిపోయావు అనడం వీడియోలో స్పష్టంగా వినిపిస్తోంది. ఆమె మాత్రం స్టాప్‌లో ఉన్న నేను బస్సు ఆపమంటే.. నన్ను చూసి నవ్వుకుంటూ ముందుకు పోనిచ్చాడని ఆరోపించింది. ఆ బస్సులోని మిగతా ప్రయాణికులు.. పోలీస్ స్టేషన్‌కు పోనివ్వమంటూ డ్రైవర్‌కు సలహా ఇవ్వడం గమనార్హం. అటు, ఈ ఘటనపై డ్రైవర్ నటేష్ బాబు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోద య్యింది. ఏపీలో ఆగస్టు 15 నుంచి మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం అందుబాటులోకి వచ్చిన తర్వాత ఇలాంటివి రోజూ ఎన్ని సంఘటలు జరుగుతాయో చూడాలి....

# గిరిజనుల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కృషి

**- మాజీ ఎమ్మెల్సీ గౌని వారి శ్రీనివాసులు**

**శాంతిపురం– సూర్య వాస్తవం, ఆగస్టు 11:** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో గిరిజన ప్రగతి కోసం పలు ఒప్పందాలు చేసుకున్నట్లు శాసనమండలి మాజీ సభ్యులు, మాజీ టీటీడీ బోర్డు మెంబర్, రాష్ట్ర తెలుగు దేశం పార్టీ అధికార ప్రతినిధి గౌని వారి శ్రీనివాసులు అన్నారు. సోమవారం ఆయన ఇక్కడ విలేకరుల సమావేశంలో మాట్లాడారు. అరకు కాఫీ బ్రాండింగ్ కు టాటా సంస్థలో ఒప్పందం కుదుర్చుకోవడం జరిగిందన్నారు. రంపచోడవరం ఐటిడిఏ ప్రాంతంలో రబ్బరు సాగు విస్తీర్ణం కోసం కేంద్రీయ రబ్బరు సంస్థతో ఒప్పందం కుదుర్చుకోవడం జరిగిందన్నారు.1600 ఎకరాల్లో కాఫీ ప్లాంటేషన్ విస్తరణ కోసం ఐటీసీ,ఐటీడీఏ పాడేరుల మధ్య ఒప్పందం జరిగిందన్నారు. ఇదే విషయమై కాఫీబోర్డుతో మరో ఒప్పందం జరిగింద న్నారు. గిరిజన ఉత్పత్తుల విక్రయానికి జిసిసితో ఒప్పందం జరిగిందన్నారు. మెప్మా ద్వారా రాష్ట్రవ్యాప్తంగా అరకు కాఫీ కియోస్క్‌ల ఏర్పాటుకు ఒప్పందం జరిగిందన్నారు. గిరిజన ప్రాంతాలలో హోమ్ స్టేల ఏర్పాటు కోసం ఓయో హోమ్స్, హోమి హాట్స్ సంస్థలతో ఒప్పందం జరిగిందన్నారు.

గిరిజన మహిళలు తయారు చేసిన ఉత్పత్తుల మార్కెటింగ్ కోసం ఫ్రాంటియరు మార్కెటింగ్, ఈజీ మార్ట్ లతో ఒప్పందం జరిగిందన్నారు. గిరిజన ప్రాంతాల అభివృద్ధి,ఆదివాసీల జీవనోపాధి అవకాశాలు, వ్యవసాయ అభివృద్ధి, అటవీ ఉత్పత్తుల మార్కెటింగ్, పర్యాటక రంగాన్ని ప్రోత్సహించడం లాంటి ముఖ్యమంత్రి నారా చంద్ర బాబునాయుడు సమక్షంలో కీలకమైన ఒప్పందాలు జరిగినట్లు వివరించారు. ఆంధ్రప్రదేశ్లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో చట్టాలు అమలు శాంతిభద్రతలు పునరుద్ధరి ంచబడ్డాయని ఇండియా జస్టిస్ రిపోర్ట్‌లో పేర్కొనడం జరిగిందని ఆయన తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో చట్టాలు చుట్టబండలయ్యారని పేర్కొన్నారు. చంద్రబాబు హయాంలో చట్టాలు అమలు బాగుందని, ప్రజలు సురక్షిత భావనలో ఉన్నారని పేర్కొన్నారు.

నాడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మభూమి సమాజం కోసం చేపట్టారన్నారు. నేడు ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు పేదరికం నిర్మూలన కోసం రాష్ట్రంతో పి4 కార్యక్రమాన్ని తీసుకువచ్చారన్నారు. రాష్ట్రంలో పేదరికం నిర్మూలన కోసం ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చేపట్టిన ఈ కార్యక్రమానికి సంపన్నులు అండగా నిలవాలని మాజీ ఎమ్మెల్సీ గౌని వారి శ్రీనివాసులు పిలుపునిచ్చారు.

# సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం



**రాప్తాడు – సూర్య వాస్తవం, ఆగస్టు 11:** ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు తమ వంతు కృషి చేస్తామని మండల టిడిపి కన్వీనర్ పంపు కొండప్ప కార్యదర్శి దగ్గుపాటి శ్రీనివాసులు పేర్కొన్నారు.సోమవారం రాప్తాడు మండలంలోని ఎర్రగుంట గ్రామంలో ప్రజా ఫిర్యాదు పరిష్కారపు వేదికను నిర్వహించారు. గ్రామ ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. సంబంధిత ప్రభుత్వ అధికారులతో మాట్లాడి చర్చించి సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కురుబ రాష్ట్ర అధ్యక్షులు గంగులకుంట రమణ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ గంగలకుంట క్రిష్ణ మాజీ కన్వీనర్ నారాయణస్వామి క్లస్టర్ ఇంచార్జి రాము గ్రామ కమిటీ అధ్యక్షులు నారాయణ సీనియర్ నాయకులు శివకుమార్ డీలర్ రాజా ఫీల్డ్ అసిస్టెంట్ రాము యానిమేటర్ నరసింహులు శేఖర్ చంద్రాయుడు ప్రజలు పాల్గొన్నారు.

## జాతీయ నులి పురుగుల

# నిర్మూలన దినోత్సవానికి ఏర్పాట్లు పూర్తి

**- డీఎమ్‌హెచ్‌ఓ**
**డాక్టర్ లక్ష్మీ నరసయ్య**



**అన్నమయ్య బ్యూరో– సూర్య వాస్తవం, ఆగస్టు 11:** జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమం కొరకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తామని అన్నమయ్య జిల్లా వైద్య ఆరోగ్య శాఖధికారి డాక్టర్ లక్ష్మీ నరసయ్య తెలిపారు. సోమవారం డీఎమ్‌హెచ్ఓ వారి కార్యాలయంలో ఈనెల 12వ తేదీన నిర్వహించబోవు "జాతీయ నులి పురుగుల నిర్మూలన కార్యక్రమం" అమలుపై మాట్లాడుతూ మన జిల్లాలో సం. 1 నుండి 19 సం.వయస్సు లోపల గల లక్ష్యం పిల్లలు 396 267 మంది ఉన్నారు. మొత్తమ్ స్కూల్స్, కళాశాల లు, వసతి గృహాలు కలిపి 5036ఉన్నాయి.వీరందరికీ ఈ నెల 12వ తేదీన అల్బెండజోల్ 400 మీ.గ్రా మాత్రలు మింగించడం జరుగుతుంది. రాష్ట్ర వ్యాప్తంగా ఢీ వార్మింగ్ డే ను ఈ నెల 12వ తేదీన నిర్వహించడం జరుగుతుంది అన్నారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలలు, డిగ్రీ, పాలిటెక్నిక్, నర్సింగ్ జూనియర్ కళాశాలలో ఉన్న 1 నుండి 19 సంవత్సరముల లోపు పిల్లలకు అల్బెండజోల్ 400 మీ.గ్రా మాత్రలు మధ్యాహ్నం భోజనం అనంతరం పంపిణీ చేయడం జరుగుతుంది అని తెలి పారు. 12వ తేదీన మాత్రలు తీసుకోని వారి కొరకు ప్రత్యేకంగా ఈ నెల 20వ తేదీన మాప్ అప్ నిర్వహించడం జరుగుతుంది అని తెలిపారు. ఈ కార్యక్రమం అమలు విజయవంతం కొరకు కన్వర్జెన్స్ సమావేశం వైద్య ఆరోగ్య శాఖ, విద్యా శాఖ, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ, గిరిజన సంక్షేమ, పురపాలక సంక్షేమ, పంచాయతీ రాజ్, స్వచ్ఛంద సేవా సంస్థలు, జువైనల్ శాఖలతో నిర్వహించడం జరరిగిందని తెలిపారు. ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం కొరకు, రక్తహీనత లేని సమాజ స్థాపనకు ప్రతీ సంవత్సరంలో రెండు దఫాలు డీ వార్మింగ్ డే కార్యక్రమంలో భాగంగా అల్బెండజోల్ 400 మీ.గ్రా మాత్రలు రాష్ట్రీయ బాల స్వస్థ్య కార్యక్రమంలో భాగంగా పిల్లలు అందరికీ ఉచితంగానే అన్ని ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలలు, జూనియర్ కళాశాలలో, అంగన్వాడీ కేంద్రాలలో పంపిణీ చేయడం జరుగుతుంది అన్నారు.

విద్యార్థులలో రక్తహీనత నివారణ చేయడం వల్ల వ్యాధిని రోధక శక్తి పెరగడంతో పాటు, మానసిక, శారీరక పెరుగుదల ఉంటుంది. ముఖ్యంగా కిశోర బాలికలకు ఐరెన్ అత్యంత అవసరమని అందుకే "రక్తహీనత రహిత సమాజ స్థాపనకు అందరం కలిసి పనిచేద్దాం" అని అన్నమయ్య జిల్లా డీఎమ్‌హెచ్ఓ కోరారు. అనంతరం జాతీయ నులిపురుగుల మాత్రలు, పోస్టర్స్, కరపత్రాలు ఇప్పటికే అన్ని పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలు, కళాశాలలకు పంపిణీ చేసామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా రాష్ట్రీయ బాల స్వస్థ్య కార్యక్రమ అధికారి డాక్టర్ శివప్రతాప్, ఎన్‌డీడీ ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ ఇంతియాజ్, అర్. బి.ఎస్.కే – డి.ఈ.ఓ వీరనరసింహులు, పాల్గొన్నారు.

# ఆపదలో ఆదుకుంటున్న టీడీపీ : ఇన్‌చార్జి మురళి



రాప్తాడు – సూర్య వాస్తవం, ఆగస్టు 11: ప్రజలు అనారోగ్య కారణాలతోను ప్రమాదాలు జరిగినప్పుడు మెరుగైన వైద్యం చేయించు కోవడానికి డబ్బులు లేక అప్పులు చేసి ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స చేయించుకున్న వాళ్లకు సీఎంఆర్ఎఫ్ ద్వారా ఆర్థిక సహాయాన్ని అందిస్తున్నామని రాప్తాడు టిడిపి ఇన్చార్జి ధర్మవరపు మురళి పేర్కొన్నారు. సోమవారం టిడిపి క్యాంప్ కార్యాలయం నందు రాప్తాడు మండలానికి చెందిన 5 మంది లబ్దిదారులకు రూ. 4.1 లక్షల చెక్కులను పంపిణీ చేశారు. గొందిరెడ్డిపల్లి పునీత్ జైస్వాల్ కి రూ.45000 పరసన్నాయనపల్లి బేబీ బుడగ అఖిల రూ.129345 గొల్లపల్లి సుధాకర్‌రెడ్డి రూ.43092 గొందిరెడ్డిపల్లి సి. వెంకట్రామిరెడ్డి రూ.42800 ఎం.చెర్లోపల్లి బట్ట చిన్న నారాయణ రూ. 149722 మంజూరు అయ్యిందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ పంపు కొండప్ప ప్రధాన కార్యదర్శి దగ్గుబాటి శ్రీనివాసులు సర్పంచులు ఎంపీటీసీలు కార్యకర్తలు లబ్ధిదారులు పాల్గొన్నారు.

## "ప్రజా సమస్యల పరిష్కార వేదిక"

# ఫిర్యాదులను నిర్ణీత సమయంలోగా పరిష్కరించాలి

**-అదనపు ఎస్పీ యం.వెంకటాద్రి**




**అన్నమయ్య బ్యూరో– సూర్య వాస్తవం, ఆగస్టు 11:** "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" లో వచ్చే ఫిర్యాదులను నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని, జిల్లా ఎస్.పి, వి.విద్యాసాగర్ నాయుడు ఐ.పి.ఎస్ ఆదేశాల మేరకు జిల్లా అదనపు ఎస్పీ (పరిపాలన) యం. వెంకటాద్రి పోలీసు అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో అదనపు ఎస్పీ ఆధ్వర్యంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమం జరిగింది. ప్రజల నుండి అదనపు ఎస్పీ గారు నేరుగా ఫిర్యాదులను స్వీకరించి వారి సమస్యలను ముఖాముఖి మాట్లాడి అడిగి తెలుసు కున్నారు. ఫిర్యాదులను సంబంధిత పోలీసు అధికారులకు అప్పగించి సకాలంలో పరిష్కరించాలని ఆదేశించారు. వికలాంగులు, వృద్ధులు, మహిళల ఫిర్యాదులకు మొదట ప్రాధాన్యతనిస్తూ సత్వరమే సమగ్ర విచారణ జరిపి, వారి సమస్యలను పరిష్కరిస్తామని అదనపు ఎస్పీ గారు తెలిపారు. జిల్లా పోలీస్ కార్యాలయానికి రాలేనటువంటి ప్రజలు జిల్లాలోని పోలీస్ స్టేషన్లో, సర్కిల్ కార్యాలయాలు, సబ్ డివిజన్ కార్యాలయాలలో ఫిర్యాదు చేయవచ్చని సూచించారు. సదరు ఫిర్యాదులను "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" ఫిర్యాదులుగానే పరిగణించి సకాలంలో సత్వర న్యాయం చేయడం జరుగుతుందని, జిల్లా అదనపు ఎస్పీ (పరిపాలన) .యం.వెంకటాద్రి తెలిపారు.

# జిల్లా కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన మదనపల్లె నూతన సబ్ కలెక్టర్



**అన్నమయ్య బ్యూరో– సూర్య వాస్తవం, ఆగస్టు 11:** మదనపల్లె డివిజన్ నూతన సబ్ కలెక్టర్ గా నియమింపబడిన చల్లా కళ్యాణి సోమవారం ఉదయం జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరిని రాయచోటి కలెక్టరేట్లోని తన చాంబర్లో మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి, మదనపల్లె సబ్ కలెక్టర్ చల్లా కళ్యాణిని అభినందించి, మదనపల్లె డివిజన్ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. అనంతరం మదనపల్లె లోని తన కార్యాలయంలో సబ్ కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించారు.

## ఆర్డీటీ ఎఫ్‌సీఆర్‌ఏను రెన్యువల్ చేయాలి



**రాప్తాడు – సూర్య వాస్తవం, ఆగస్టు 11:** కేంద్ర ప్రభుత్వం ఆర్డీటీ ఎఫ్‌సీఆర్‌ఏను రెన్యువల్ చేయకపోవడంతో జిల్లాలోని ఆర్డీటి సంస్థకు విదేశాల నుండి నిధులు రావడం లేదు.దీనివలన నిరుపేద కుటుంబాలకు పేద ప్రజలకు అనాధలకు విద్యార్థిని విద్యార్థులకు సంస్థ చేస్తున్న సేవకు ఆటంకం ఏర్పడే ప్రమాదం పొంచి ఉంది. సమస్య తీవ్రతను దృష్టిలో పెట్టుకొని ఉమ్మడి అనంతపురం జిల్లా కూటమి ప్రభుత్వం ఎమ్మెల్యేలు ఎంపీలు ఢిల్లీకి వెళ్లిన ప్రతిసారి బిజెపి కేంద్ర ప్రభుత్వ హోం మంత్రి అమిత్ షాను ఇతర కేంద్ర మంత్రులను కలుస్తున్నారు. అందులో భాగంగానే ఉమ్మడి అనంతపురం జిల్లా ఎమ్మెల్యేలు ఎంపీలతో పాటు ధర్మవరం టిడిపి ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్ కేంద్ర మంత్రి అమిత్ షాను కలిసి వినతి పత్రం అందజేశారు. ఎమ్మెల్యేలు ఎంపీలు ఆర్డీటి సంస్థ చేస్తున్న సేవలు గురించి వివరిస్తూ సమస్య తీవ్రతను తెలియజేశారు.

## మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ జీవో జారీ చేసిన ప్రభుత్వం

**- ఆర్టీసీ బస్సుల్లో మహిళల భద్రతకు సీసీ కెమెరాలు ఏర్పాటు**
**- రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి**



**రాయచోటి – సూర్య వాస్తవం, ఆగస్టు 11:** గత వైకాపా ప్రభుత్వం ఆర్టీసీని విచ్చిన్నం చేసిందని రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సోమవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణంపై వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఓర్వలేక పోతోందని, మహిళలకు మేలు చేస్తుంటే సాక్షి మీడియా ద్వారా అబద్ధాలు ప్రచారం చేస్తోందని తెలిపారు. రాష్ట్రంలో ఉన్న ప్రతి తల్లికి, చెల్లికి పథకం ద్వారా లబ్ది, తల్లి, చెల్లిపై ఆస్తుల వివాదాలు సృష్టించిన చరిత్ర జగన్? రెడ్డి దే. ఆర్టీసీ బస్సుల్లో మహిళల భద్రతకు సీసీ కెమెరాలు ఏర్పాటుచేసి అన్ని రకాల బస్సుల్లో ఒకేసారి అమలు చేస్తే ఆర్టీసీపై భారీ భారం పడుతుందని ఏది ఏమైనప్పటికీ మాట నిలబెట్టుకోవడం ముఖ్యమంత్రి చంద్రబాబు కు వెన్నుతో పెట్టిన విద్య అని సూపర్ సిక్స్ సూపర్ సక్సెస్ అయిందని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## రాహుల్ గాంధీ అరెస్ట్ కేంద్ర ప్రభుత్వ పిరికి చర్య

**- రాహుల్ గాంధీ అక్రమ అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నాం**
**- రాయదుర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జి గౌని ప్రతాపరెడ్డి**



**రాయదుర్గం – సూర్య వాస్తవం, ఆగస్టు 11:** రాయదుర్గం పట్టణంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి గౌని ప్రతాపరెడ్డి నివాసం లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సోమవారం మీడియాతో మాట్లాడారు. కేంద్రంలో ఓట్లు చోరీ జరగడంతోనే మోదీ ప్రభుత్వం ఏర్పడిందని తమ నాయకుడు రాహుల్ గాంధీ సాక్షాధారాలతో వివరించడానికి ఎలక్షన్ కమిషన్ ఆఫీసుకు శాంతియుతంగా ర్యాలీతో వస్తున్న తమ నాయకుడిని అక్రమ అరెస్టు చేయడం కేంద్ర ప్రభుత్వం పిరికి చర్యగా అభివర్ణిస్తున్నామని పేర్కొన్నారు. అక్రమ అరెస్టుల ధోరణిని కేంద్ర ప్రభుత్వం విడనాడాలని కోరారు. సాక్షాదారాలతో వస్తున్న రాహుల్ గాంధీ ని పోలీసులను అడ్డుపెట్టుకొని అరెస్టు చేయించడం దుర్మార్గమన్నారు. పోలీసులతో రాహుల్ గాంధీ ని అడ్డగించడం కేంద్ర ప్రభుత్వం ఓట్లు చోరీ జరిగింది అన్నది ఒప్పుకున్నట్లే అని విమర్శించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ టౌన్ కన్వీనర్ జయన్న, మైనార్టీ నాయకుడు బిలాల్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మహబూబ్ భాష, మంజు పాల్గొన్నారు.

## పామిడిలో "హర్ ఘర్ తిరంగా" ర్యాలీ




**పామిడి– సూర్య వాస్తవం, ఆగస్టు 11:** పామిడి మండలంలో బీజేపీ మండల అధ్యక్షులు అంజి నాయక్, ఎంపీడీవో ఆధ్వర్యంలో "హర్ ఘర్ తిరంగా" ర్యాలీ, ఇన్‌చార్జి నాగసముద్రం శ్రీదేవి ఆధ్వర్యంలో జాతీయ గీతం పై అమరవీరుల పట్ల గౌరవ సూచిస్తూ నిర్వహించిన "హర్ ఘర్ తిరంగా" కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్ ముఖ్య అతిథులుగా పాల్గొని భారత జెండా ప్రతీకాత్మకతపై ప్రత్యేక సందేశాలు అందించారు. అంకాల్ రెడ్డి, కవిత శర్మ, నాగేంద్ర, డాక్టర్ నాగేంద్ర, రైజింగ్ రాజశేఖర్, విశ్వనాథ్ సహా స్థానిక నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు, అధికారులు, స్థానికులు కూడా హాజరై ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా దేశ భక్తి జ్వాలను నొక్కి చెబుతూ, ప్రతి ఇంటిలో జెండా ఎగురవేయడం ద్వారా జాతీయ గర్వాన్ని కలిగి ఉండాలని తెలియజేసారు.

## "హర్ ఘర్ తిరంగా"లో 100 మీటర్ల జాతీయ జెండాతో ఘనంగా ర్యాలీ




**అన్నమయ్య బ్యూరో– సూర్య వాస్తవం, ఆగస్టు 11:** అజాది కా అమృత్ మహోత్సవ్‌లో భాగంగా "హర్ ఘర్ తిరంగా" కార్యక్రమం సోమవారం ఉదయం రాయచోటిలో విద్యాశాఖ, జిల్లా పర్యాటక శాఖ,ప్రభుత్వ వివిధ శాఖల ఆధ్వర్యంలో ర్యాలీని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని రాయచోటి లోని చిత్తూరు రోడ్డు వద్ద ఉన్న శివాలయం జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్, జిల్లా పర్యాటక శాఖ అధికారి నాగభూషణం, డి ఐఈఓ రవికుమార్, డైట్ కాలేజ్ ప్రిన్సిపల్, డీఈవో సుబ్రహ్మణ్యం, డిఎస్పి కృష్ణమోహన్, జి ఎస్ డబ్ల్యూ లక్ష్మీపతి, రాయచోటి తాసిల్దార్ నరసింహాకుమార్, ఎంపీడీవో సురేష్ బాబు, తదితర జిల్లా అధికారులు తదితరులతో కలిసి పచ్చ జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ ర్యాలీని రాయచోటిలోని చిత్తూరు రోడ్డు వద్ద ఉన్న శివాలయం దగ్గర నుండి బంగ్లా సర్కిల్ వరకు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చివరిగా బంగ్లా సర్కిల్ దగ్గర, కార్యక్రమం లో పాల్గొన్న విద్యార్థిని, విద్యార్థులతో మానవహారం గా ఏర్పడి 100 మీటర్ల జాతీయ జెండాతో జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ ర్యాలీలో ప్రభుత్వ జూనియర్ కళాశాల( బాలికలు), జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ ప్రభుత్వ జూనియర్ కాలేజ్, కల్పన ఒకేషనల్ జూనియర్ కాలేజ్, లక్ష్మీ శ్రీనివాస్ ఒకేషనల్ జూనియర్ కాలేజ్, శ్రీ సందీప్ జూనియర్ కాలేజ్, పద్మావతి జూనియర్ కాలేజ్( బాలికలు), సిఎస్ రాజు జూనియర్ కాలేజ్, శ్రీసాయి జూనియర్ కాలేజ్, చందన శ్రీ ఒకేషనల్ జూనియర్ కాలేజ్, డైట్ కాలేజ్, నర్సింగ్ కాలేజ్ విద్యార్థినీ విద్యార్థులు, ఏఎన్ఎంలు,తదితర విద్యాసంస్థల నుంచి సుమారు 2000 మంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, ప్రభుత్వ, ప్రైవేటు జూనియర్ కళాశాల విద్యార్థిని, విద్యార్థులు, ప్రజలు, వివిధ శాఖల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





## మీ రోత రాతలు మానుకోకపోతే.. తీవ్ర పరిణామాలు ఉంటాయి

- సాక్షి పత్రికకు స్టోర్ డీలర్ సంఘం నాయకుల హెచ్చరిక
- మా ఎమ్మెల్యేపై అభిమానంతో ఫ్లెక్సీలు కట్టుకుంటే మీకేంటి బాధ...?
- డబ్బులు వసూళ్లు చేసినట్టు మీ వద్ద ఆధారాలు ఉన్నాయా..?
- మా పార్టీలో ఓ నేతతో పాటు మీకు తగిన బుద్ధి చెప్తాం





**అనంతపురం క్రైం – సూర్య వాస్తవం, ఆగస్టు 11:** మా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పై అభిమానంతో ఫ్లెక్సీలు కట్టుకుంటే.. సాక్షి పత్రికకు వచ్చిన బాధ ఏంటో అర్థం కావడంలేదని.. స్టోర్ డీలర్ సంఘం నాయకులు అన్నారు. అనంతపురం అర్బన్ టిడిపి కార్యాలయంలో నియోజకవర్గ వర్గ స్టోర్ డీలర్ల సంఘం అధ్యక్షుడు బోయ శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి బి.రాము, తెలుగుదేశం పార్టీ వాల్మీకి బోయ సాధికార సమితి రాష్ట్ర సమితి నాయకుడు మణిరవి వాల్మీకి, డీలర్లు నారాయణస్వామి, శ్రీనివాసులు మీడియాతో మాట్లాడుతూ ఎమ్మెల్యే దగ్గుపాటి జన్మదిన వేడుకలకు స్టోర్ డీలర్లతో బలవంతపు వసూళ్లు అంటూ సాక్షి పత్రిక రాసిన వార్తలపై తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. అసలు మేము డబ్బులు వసూలు చేసినట్టు మీ వద్ద ఆధారాలు ఉన్నాయా అంటూ నిలదీశారు. ఎవరు చెబితే ఈ వార్తలు రాశారని ప్రశ్నించారు. గత కొన్ని రోజులుగా అర్బన్ ఎమ్మెల్యేపై ఇలా విషం చిమ్ముతు న్నారన్నారు. కేవలం ఒక్క దగ్గుపాటిపై మాత్రమే కాకుండా రాష్ట్రంలో ఏ నియోజకవర్గంలో చూసినా.. ఎమ్మెల్యేలపై ఇలా ంటి వార్తలే రాస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తు న్నారన్నారు. వారి అధినేత లిక్కర్స్ స్కామ్ లో ఇరుక్కు పోయి ప్రజల ముందు దిగజారి పోయారన్నారు.దీనిని కప్పిపుచ్చుకునేందుకు ఎమ్మెల్యేలపై ఇలాంటి అసత్య ప్రచారాలు చేస్తున్నారన్నారు. అర్బన్ నియోజకవర్గంలో గతంలో ఎప్పుడు లేని విధంగా ఎమ్మెల్యే దగ్గుపాటి అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నారన్నారు. ఈ అభివృద్ధిని చూసి ఓర్వలేక కొందరు నాయకులు కుట్రలు పన్నుతున్నారన్నారు. మా పార్టీలో కూడా కొందరు గోడమీద పిల్లిలా వ్యవహరిస్తూ మీలాంటి వారికి సహకరిస్తున్నారన్నారు. మా పార్టీలో కొందరు నేతలు చేస్తున్న వ్యవహారం మీద ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఫిర్యాదు చేస్తామని స్పష్టం చేశారు. ఇప్పటికైనా ఇలాంటి నీచపురాతలు మానుకోకపోతే.. సాక్షి పత్రికకు ఎలా బుద్ధి చెప్పాలో మాకు తెలుసునని హెచ్చరించారు. అవసరమైతే పరువు నష్టం దావా వేసేందుకు కూడా సిద్ధం అన్నారు. ఈ కార్యక్రమంలో స్టోర్ డీలర్లు దలవాయి వెంకటేష్, జయప్రకాష్ బాలా, మహేష్, కులందర్, బాలాజీ, హేమంత్, భరత్, అశోక్ లు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో పర్సనాలిటీ డెవలప్మెంట్‌పై ఆవగాహన






**అన్నమయ్య బ్యూరో – సూర్య వాస్తవం, ఆగస్టు 11:** అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో సోమవారం పర్సనాలిటీ డెవలప్మెంట్ అంశంపై (వ్యక్తిత్వ వికాస కార్యక్రమం) అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ అవగాహన కార్యక్రమానికి ప్రముఖ కార్పొరేట్ ట్రైనర్ జి.చంద్రశేఖర్ రిసోర్స్ పర్సన్ గా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆత్మవిశ్వాసం, సృజనాత్మకత, మానసిక స్థైర్యం, మరియు భవిష్యత్తు సవాళ్లను ధైర్యంగా ఎదుర్కొనే సామర్థ్యం వంటి అంశాలపై కూలంకుషంగా విద్యార్థిని విద్యార్థులకు వివరించారు.ఈ ప్రేరణాత్మక ఉపన్యాసంలో, ఆయన, "వ్యక్తిత్వ వికాసం అంటే కేవలం బాహ్య రూపాన్ని మెరుగుపరచడం కాదు, అంతర్గత ఆలోచనా విధానం, నైతిక విలువలు, క్రమశిక్షణ మరియు ఆత్మవిశ్వాసం కలయిక" అని పేర్కొన్నారు. విద్యార్థులు సమయపాలన, లక్ష్య నిర్ధారణ, టీమ్‌వర్క్, కమ్యూనికేషన్ నైపుణ్యాలు వంటి అంశాలను ఆచరణలో అమలు చేసుకుంటే మాత్రమే జీవితంలో విజయాలు సాధించగలరని సూచించారు. ఈ సందర్భంగా కళాశాల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ ఎం. సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థులలో నాయకత్వ లక్షణాలు, సృజనాత్మక ఆలోచన, సామాజిక బాధ్యతా భావాన్ని పెంపొందిస్తాయని అన్నారు. విద్యార్థులు స్వీయపరిశీలన అలవాటు చేసుకోవాలని, నిరంతర అభ్యాసం ద్వారా తమ ప్రతిభను మరింతగా పెంచుకుని అనుకున్న లక్ష్యాన్ని సాధించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచిం చారు. ఈ సందర్భంగా కళాశాల యజమాన్యం అతిథిని సన్మానించి జ్ఞాపికను బహూకరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సి పల్ డాక్టర్ వి. బాలాజీ, కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ వి. వెంకటరమణ సైన్స్ అండ్ హ్యూమానిటీస్ విభాగాధిపతి డాక్టర్ ఎన్. నాగేంద్ర వివిధ విభాగాధిపతులు అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



### ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం

# చైర్మన్‌గా ముండ్ల శ్రీనివాసులు రెడ్డి

**- డైరెక్టర్లుగా నీలం గోవింద్ రెడ్డి, మాకం వెంకటసుబ్బయ్య(భరత్),**

**చెన్నూరు-సూర్య వాస్తవం, ఆగస్టు 11:** చెన్నూరు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్‌గా మండలంలోని ఓబులంపల్లి గ్రామానికి చెందిన ముండ్ల శ్రీనివాసులు రెడ్డి నియమితులయ్యారు.అలాగే డైరెక్టర్లుగా స్థానిక బ్రాహ్మణ వీధికి చెందిన నీలం గోవింద్ రెడ్డి, మండలంలోని చిన్న మాచుపల్లి గ్రామానికి చెందిన మాకం వెంకటసుబ్బయ్య( భరత్) ఎంపికయ్యారు. రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షుడు. పుత్త నరసింహారెడ్డి, కమలాపురం నియోజకవర్గం శాసనసభ్యులు పుత్త కృష్ణ చైతన్య రెడ్డి వీరి పేర్లను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లిన విషయం తెలిసిందే. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం మూడో విడతలో జిల్లాలో 27 ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలకు చైర్మన్ అలాగే ఇద్దరు డైరెక్టర్లుగా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు చెన్నూరు మండలంలో ముగ్గురికి నామి నేటెడ్ పదవులు దక్కుతున్నాయి. చైర్మన్ గా ఎంపికైన ముండ్ల శ్రీనివాసులు రెడ్డికి కష్టపడి పనిచేసిన వ్యక్తిగా మండలంలో మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. అప్పట ినుంచి



తెలుగుదేశం పార్టీలో కీలక పదవిలో పనిచేస్తూనే 2014లో గుర్రంపాడు ఎంపిటిసి గా ఆయన పోటీ చేసి ఓడిపోయారు.అలాగే 2021లో జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో శ్రీనివాసులు రెడ్డి తన తల్లిని పోటీ చేయించి స్వల్ప ఓట్లతో ఓటమి పాల య్యారు. బ్రిటీష్ కాలం నుంచి గుర్రంపాడు గ్రామపంచాయతీ ఏకగ్రీవం అవుతూ వచ్చేది కానీ ఓబులంపల్లి గ్రామం లో మొట్టమొదటిసారి సర్పంచ్ గా పోటీచేయించడం ద్వారా ఆయన రాజకీయాలలో తనదైన శైలిలో చురుకైన పాత్ర వహించారు . ఇలా రెండుసార్లు ఎన్నికల్లో పోటీచేసి స్వల్ప తేడాతో ఓటమిపాలైనప్పటికీ గుర్రంపాడు గ్రామపంచా యతీ ప్రజలు ముండ్ల శ్రీనివాసులు రెడ్డి పట్ల ఎంతో ప్రేమా భిమానాలు కురిపించారు. గత సార్వత్రిక ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి అయిన పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి గెలుపు కోసం ఎంతో కృషి చేయడం జరిగింది. పార్టీకి తను చేసిన సేవలను గుర్తించిన అధిష్టానం అలాగే టిడిపి రాష్ట్ర కార్యదర్శి పుత్తా నరసిం హారెడ్డి, కమలా పురం శాసనసభ్యులు పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి లు నాకు ఈ పదవి ఇవ్వడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఆయన వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే మండల కన్వీనర్ కల్లూరు విజయ భాస్కర్ రెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ ఇందిరెడ్డి శివారెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేశారు. అదేవిధంగా డైరెక్టర్లుగా ఎంపికైన చెన్నూరు బ్రాహ్మణ విధికి చెందిన నీలం గోవింద్ రెడ్డి. చిన్న మాచు పల్లి గ్రామానికి చెందిన మాకం వెంకటసుబ్బయ్య (భరత్) ఎన్.చంద్రబాబునాయుడు.ఐటి విద్య శాఖామంత్రి లోకేష్ కి ధన్యవాదాలు తెలియజేశారు.

### ఎన్నికల ప్రక్రియ బలోపేతంలో

# రాజకీయ పార్టీల అభిప్రాయాలు, సూచనలు కీలకం

**- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ శ్రీధర్ చామకూరి**

**అన్నమయ్య బ్యూరో - సూర్య వాస్తవం, ఆగస్టు 11:** ఎన్నికల ప్రక్రియను బలోపేతం చేయడానికి రాజకీయ పార్టీల అభిప్రాయాలు మరియు సూచనలు కీలకమని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి పేర్కొన్నారు. సోమవారం సాయంత్రం రాయచోటి కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో అన్నమయ్య జిల్లాలో ఓటర్ల సవరణ - 2025, పోలింగ్ కేంద్రాల మార్పులు, చేర్పులు, వివిధ రకాల ఫారములు, తదితర అంశాలపై వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ముందుగా డిఆర్ఓ మధుసూదనరావు, రాజకీయ పార్టీల




ప్రతినిధులతో గత సమావేశంలో చర్చించిన వివిధ విషయాలు, సంబంధిత చర్యలపై రాజకీయ పార్టీల ప్రతినిధులకు క్లుప్తంగా వివరించారు. అనంతరం జిల్లా ఎన్నికల అధికారి మరియు జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి మాట్లాడుతూ అన్ని రాజకీయ పార్టీలు బిఎల్ఏలను నియమించి సంబంధిత నియామక పత్రాలను ఈ ఆర్ ఓ లకు సమర్పించా లని తెలిపారు. బిఎల్ఓలపై సమీక్షిస్తూ జిఎస్డబ్ల్యూఎస్ శాఖలో బదిలీల కారణంగా చాలామంది బిఎల్వోలు మారారని సంబంధిత వివరాలను రాజకీయ పార్టీలకు అందజేయాలని డిఆర్ఓకు సూచించారు. పోలింగ్ కేంద్రాలలో మార్పులు చేర్పులపై సమీక్షిస్తూ జిల్లాలో మార్పులు చేర్పుల గురించి భారతదేశ ఎన్నికల కమిషన్కు తగు చర్యలు నిమిత్తం పంపుతామని తెలిపారు. కొత్తగా ఏమైనా పోలింగ్ కేంద్రాల ఏర్పాటు మరియు మార్పులు కావాలి అనుకుంటే దానికి ఎన్నికల సంఘం వారు అవకాశం ఇస్తారని తెలిపారు. ఈ సమావేశంలో రాజంపేట మదనపల్లె సబ్ కలెక్టర్లు హెచ్ ఎస్ భావన, చల్ల కళ్యాణి, డిఆర్ఓ మధుసూదన్ రావు, రాయచోటి ఆర్డీవో శ్రీనివాస్, రాయచోటి తాసిల్దారు నరసింహ కుమార్, కోఆర్డినేషన్ సెక్షన్ సూపరింటెండెంట్ రామాంజనేయులు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

### పత్తికొండ పట్టణంలో

# బీసీ బాలికల వసతి గృహం ఏర్పాటు చేయాలి

**- ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ డిమాండ్**

**పత్తికొండ టౌన్ - సూర్య వాస్తవం, ఆగస్టు 11:** అఖిల భారత విద్యార్థి సమైక్య అఖిల భారత యువజన సమాఖ్య ఆధ్వర్యంలో స్థానిక పత్తికొండ ఆర్డిఓ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది దీనికి సంబంధించి ఏఐఎస్ఎఫ్ మండల కార్యదర్శి శివ ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు హనుమేష్ ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి అల్తాఫ్ మాట్లాడుతూ పత్తికొండలో ప్రభుత్వ బీసీ బాలికల వసతి గృహాన్ని ఏర్పాటు చేయాలని పత్తికొండ బీసీ బాలికల వసతి గృహంలో దాదాపు 250 విద్యార్థులు దాకా ఉన్న అందులో విద్యార్థులకు రాత్రిపూట పడుకోవ డానికి కూడా స్థలం లేదని అలాగే వర్షాకాలంలో వర్షాలు పడటం వలన హాస్టల్ కూడా కారుతుందని పత్తికొండలో బీసీ హాస్టల్ లేకపోవడం వలన విద్యార్థులు విద్యార్థులు తల్లిదండ్రులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని గత 15 సంవత్సరాలుగా పత్తికొండలో బీసీ బాలికల వసతి గృహం ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులకు, ఎన్ని వినతి పత్రాలు అందించిన అధికారులు పట్టించుకోవడంలేదని బీసీ బాలికల వసతి గృహం లేకపోవడం వలన బాలికలు చదువులకు దూరమయ్యే అవకాశం ఉంది బీసీ బాలికల




వసతి గృహం ఏర్పాటు చేస్తామని ఎన్నికల ముందు నాయకులు, మేము అధికారంలోకి వస్తే బిసి హాస్టల్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన ఎమ్మెల్యేలు మారుతున్నారే తప్ప బీసీ హాస్టల్ నిర్మించడంలో విఫలం అయ్యారని తక్షణమే బీసీ బాలికల వసతి గృహాన్ని పత్తికొండ పట్టణంలో ఏర్పాటు చేయాలని ఇప్పటికైనా అధికారులు మొద్దు నిద్ర విడిచి విద్యార్థి సమస్యలను దృష్టిలో పెట్టుకొని ఇప్పటికైనా బీసీ బాలికల వసతి గృహాన్ని ఏర్పాటు చేయాలని అఖిల భారత విద్యార్థి యువజన సంఘాలు ఏఐఎస్ఎఫ్ -ఏఐవైఎఫ్ గా డిమాండ్ చేయడం జరిగింది లేని పక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమాలను ఉధృతం చేస్తామని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఉపేంద్ర నాయకులు, ఇమ్రాన్ ఏఐవైఎఫ్ తుగ్గిలి మండల కార్యదర్శి వినోద్ విశ్వనాథ్ రంగడు విద్యార్థి యువజన సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# స్వాతంత్ర్యదినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుదాం

**- సబ్ కలెక్టర్ భావన**

**అన్నమయ్య బ్యూరో - సూర్య వాస్తవం, ఆగస్టు 11:** రాజంపేట నగరంలో భారత దేశ 79వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుదామని అధికార్ల సమక్షంలో సబ్ కలెక్టర్ హెచ్ ఎస్ భావన తెలిపారు 79వ స్వాతం త్ర్య దినోత్సవ వేడుకలపై సోమవారం ఉదయం అధికార్లతో సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి రాజంపేట సబ్ కలెక్టర్ కార్యాలయ ఏవో శ్రీధర్ క్యాంపు క్లర్క్ శశికిరణ్ తో పటు రాజంపేట టౌన్ సిఐ నాగార్జున,ఎం ఈ ఓ సుబ్బారాయుడు, అగ్నిమాపక కేంద్ర అధికారి శివయ్య, రాజంపేట మండల కోఆర్డినేటర్ సాయిప్రసాద్, అసిస్టెంట్ బిసి వెల్ఫేర్ ఆఫీసర్ నాగేంద్ర రాజు డిప్యూటీ డిఎమ్ హెచ ఓ డాక్టర్ ఎస్ శేఖర్, జూనియర్



ఇంజినీర్ ఏపీసీబీ కె సుబ్రహమణ్యం, సబ్ రిజిస్ట్రార్ శ్రీని వాసులు, లెక్చరర్ గవర్నమెంట్ డిగ్రీ కాలేజీ పి.నరేష్ బెహార్, మూర్తి తడితర అధికారులు పాల్గొన్నారు.

ఈ సందర్భాంగా మాట్లాడుతూ పతాకావిష్కరణకు ముందు గానే హాజరు కావాలన్నారు. నిర్దేశించిన కార్యాచరణ పనులు నెరవేర్చాలని కోరారు. పతాకావిష్కరణ అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతాయని భావన పేర్కొన్నట్లు ఏవో శ్రీధర్ తెలిపారు.

# మంత్రి నాదెండ్ల మనోహర్‌కు ఘన స్వాగతం

**- పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికిన నాయుడుపేట ఏఎల్పి చైర్మన్**

**- జనసేన పార్టీ ఇన్‌చార్జ్ ఉయ్యాల ప్రవీణ్**

**నాయుడుపేట- సూర్య వాస్తవం, ఆగస్టు 11:** జనసేన పార్టీ పిఏసి చైర్మన్,రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ కు సోమవారం రేణిగుంట ఎయిర్ పోర్ట్ వద్ద సూళ్లూరుపేట నియోజ కవర్గ జనసేన పార్టీ ఇంచార్జి, నాయు డుపేట ఏఎంసీ చైర్మన్ ఉయ్యాల ప్రవీణ్ ఘన స్వాగతం పలికారు.రైల్వే కోడూరు వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ చైర్మన్ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన మంత్రి నాదెండ్ల మనోహర్ ను రేణిగుంట ఎయిర్ పోర్ట్ వద్ద ఉయ్యాల ప్రవీణ్ మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి నాదెండ్ల మనోహర్ కు ఉయ్యాల ప్రవీణ్ పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు.



# తోపుదుర్తి ఇంట్లో రక్షాబంధన్..



**రాప్తాడు- సూర్య వాస్తవం, ఆగస్టు 11:** ప్రతి కుటుంబంలోనూ అన్నదమ్ములకు అక్క చెల్లెలు ఉండాలని రాప్తాడు మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి తెలియజేశారు.రాఖీ పండుగ శుభ సంధర్భంగా సోమవారం రాప్తాడు నియోజకవర్గం లోని మహిళలు పెద్ద ఎత్తున మాజీ ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి ఇంటికి వెళ్ళి రాఖీలు కట్టినారు. మాజీ ఎమ్మెల్యే నియోజకవర్గ మహిళలకు రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలియజేశారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు.

# ముజీబ్ అహ్మాద్‌కు అరుదైన గౌరవం

**- తన తొలి అభిమాని అని పేర్కొన్న జూనియర్ ఎన్టీఆర్**



**ఆదోని - సూర్య వాస్తవం, ఆగస్టు 11:** ఆదోని పట్టణానికి చెందిన ముజీబ్ అహ్మాద్‌కు తన అభిమాన నటుడు ఎన్టీఆర్ నుంచి అరుదైన ప్రశంస లభించింది. ఆదివారం రాత్రి హైదరాబాద్‌లో ఎన్టీఆర్, హృతిక్ రోషన్ నటించిన 'వార్-2' సినిమా ప్రీ రీలిజ్ ఈవెంట్ జరిగిన విషయం విదితమే..ఈ సందర్భంగా ఎన్టీఆర్ మాట్లాడుతూ.. మొదటిసారి నన్ను కలిసిన అభిమాని ఆదోనికి చెందిన ముజీబ్ అహ్మాద్. అద్దె కార్యాలయంలోంచి బయటికి వస్తున్నప్పుడు ముజీబ్ కనిపించాడు. ఎవరండి మీరు అన్నాను. నేను మీ ఫ్యాన్ అని అన్నాడు. నాకు అర్థం కాలేదు. ఏంటి ఫ్యానా అని అడిగా. ఒక్క సినిమా అయినా రిలీజ్ కాలేదు.. అప్పుడే అభిమానా అని అన్నాను. ఇక నుంచి మీ వెంటే ఉంటానన్నాడు. అలా మొదలై.. 25 ఏళ్లుగా ఎనలేని ప్రేమను ఇచ్చే ఇంతమంది అభిమానులు దొరకడం నిజంగా నా అదృష్టం. ముజీబ్ తర్వాత ఒక్కొక్కరిగా 25 ఏళ్లలో చాలా మంది నాతో కలిసివచ్చారనీ తెలిపారు. ముజీబ్ అహ్మాద్ ప్రస్తుతం జూనియర్ ఎన్టీఆర్ అభిమాన సంఘం ఏపీ కన్వీనర్‌గా సేవలందిస్తున్నారు.

# గుత్తిలో స్వతంత్ర సమరయోధుల కుటుంబాలకు ఘనంగా సన్మానం

**గుత్తి - సూర్య వాస్తవం, ఆగస్టు 11 :** గుత్తి పట్టణం ఆజాదికా అమృత్ మహెూత్సవ్ కార్యక్రమంలో భాగంగా గుత్తి మున్సిపల్ ఆఫీసు యందు హర్ ఘర్ తిరంగా కార్యక్రమ నిర్వహణ జరిగింది. ఈ కార్యక్ర మంలో స్వాతంత్ర్య సమరయో ధుల స్మరించుకుని వారి కుటుంబ సభ్యులు అయిన ఎద్దుల శరబా రెడ్డి కుమారుడు ఎద్దుల సూర్య నారాయణ రెడ్డిని,కలుగోట్ల వెంక ట్రామయ్య తమ్ముని కుమారుడు కలుగోట్ల రామమోహన్‌ని మున్సి పల్ చైర్ పర్సన్ వన్నూర్ బీ కమీ షనర్ బి.జబ్బార్ మియా సన్మానించి వారి ద్వారా గాంధీ పెద్దవా డుగూరుకు వచ్చినప్పటి స్వాతం త్ర్య విషయాలు, సమరయోధులు చేసిన పోరాటాలను తెలియజేశారు. మున్సిపల్ ఆఫీసు నుండి ఎ న్టీఆర్ సర్కిల్ వరకు ర్యాలీ ద్వారా స్వాతంత్ర్య దినోత్సవం ప్రాముఖ్యతను ప్రజలకు తెలియ జేసేలా ర్యాలీ చేపట్టామని కమీషనర్ బి.జబ్బార్ మియా తెలిపారు. ఈ కార్య క్రమంలో మేనేజర్ రాంబాబు డి.ఈ.ఈ హేమచంద్ర కుమార్,టి పియస్ మారుతి ప్రసాద్,శానిట రీ ఇన్స్ పెక్టర్ మహబూబ్ భాషా, ఆర్.ఓ కమలాకర్ సతీష్, మెప్మా అధికారులు చంద్ర శేఖర్,ప్రసన్న బాబు, గుత్తి కోట భాస్కర్, వైసిపి యువనాయకులు షఫీ, మెప్మా ఆర్.పిలు,మహిళా సంఘాల స భ్యులు, సచివాలయ సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది పెద్ద ఎత్తున పాల్గొన్నారు.





### ఆలయం సాక్షిగా

# ప్రభాస్ పెళ్లి గురించి పెద్దమ్మ!

ప్రభాస్ పెళ్లిపై నిత్యం మీడియాలో కథనాలు సహజం. అదిగో పులి..ఇదిగో తోక అన్నట్లు ప్రచారం తప్ప పెళ్లి గురించి అసలు సంగతి మాత్రం బయటకు రావడం లేదు. అలాగని ప్రభాస్ పెళ్లి చేసుకోకుండా ఉండి పోతాడా? అంటే అదీ లేదు. ప్రభాస్ ని అడిగినా...ఆ కుటుంబంలో ఇంకెవరు స్పందించినా పిల్ల కుదరడం లేదనే సమాధానమే వస్తోంది. కళ్యాణ గడియలు వచ్చే వరకూ పిల్ల దొరకదంటారు. అలా డార్లింగ్ పెళ్లి విషయంలో పిల్ల మాత్రం ఓ సస్పెన్స్ గా మారింది. మరి ఆ పిల్ల ఎక్కడుందా? పెళ్లి ఎప్పుడు జరుగుతుందో? ఆ పెరుమాళ్లే తేల్చాలి. కానీ ప్రభాస్ పెళ్లిపై కథనాలకు మాత్రం ఫుల్ స్టాప్ పడదు. తాజాగా ప్రభాస్ పెద్దమ్మ శ్యామలా దేవి ఓ ఆలయాన్ని సందర్శించిన అనంతరం మీడియాతో మాట్లాడుతూ తనయుడి పెళ్లి గురించి స్పందించారు. ప్రభాస్ త్వరలోనే వివాహం చేసుకుంటారని, తమ కుటుం బమంతా ఆ పెళ్లి కోసం ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నట్లు తెలిపారు. పెళ్లి కూతురు ఎవరు ? అన్నది చెప్పలేదు కానీ పిల్ల కుదిరినట్లే పెద్దమ్మ స్పందిం చారు. అతి త్వరలోనే పెళ్లి ప్రకటన వస్తుంది? అన్నట్లు మాట్లాడారు. వివాహం అత్యంత వైభవంగా జరు గుతుందని ధీమా వ్యక్తం చేసారు. ఫ్యాన్స్‌లో సందేహాలు ఆ సందర్భం వచ్చినప్పుడు మీడియాను పిలిచి తామే స్వయంగా విషయాన్ని వెల్లడిస్తామన్నారు. ప్రభాస్ బహుళ ప్రాజెక్ట్ లతో బిజీగా ఉన్నా వ్యక్తిగత జీవితంలో పెళ్లి అనే అడుగు కోసం అతడు సమయం కేటా యించాల్సిన సమయం ఆసన్నమైం దన్నారు. మొత్తానికి మరోసారి అభిమానుల్ని ఊరించే వార్తే ఇది. ప్రభాస్ పెళ్లి గురించి డార్లింగ్ కంటే ఆయన అభిమానులే ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. అతి త్వరలోనే ఆ గుడ్ న్యూస్ అభిమానులు వినే అవకాశం ఉంది. ప్రస్తుతం ప్రభాస-రాజాసాబ్-ఫౌజీ- సినిమా షూటింగ్ ల్లో బిజీగా ఉన్న సంగతి తెలిసిందే. -రాజాసాబ్- చిత్రీకరణ క్లైమాక్స్ కు వచ్చింది. సెప్టెంబర్ కల్లా - ఫౌజీ-- చిత్రీకరణ పూర్తవుతుంది. అనంతరం వాటి రిలీజ్ పనుల్లో మేకర్స్ బిజీ అవుతారు. ఈ లోగానే డార్లింగ్ -స్పిరిట్- చిత్రాన్ని పట్టాలెక్కిస్తారు.

### ఆధ్యాత్మిక సినిమాలతో

# సుధీర్, నిఖిల్.. ఇద్దరి టార్గెట్ ఒకటే



తెలుగు హీరో సుధీర్ బాబు హిట్ అందుకొని చాలా కాలం అయ్యింది. ఇప్పుడు ఆయన జటాధర సినిమాతో ప్రేక్షకుల ముందుకు రానున్నారు. ఈ టైటిల్ చూడగానే ప్రేక్షకులకు డివైన్ వైబ్ వచ్చేసింది. నిజానికి టైటిలే సినిమాపై హైప్ క్రియేట్ చేస్తుంది. ఆధ్యాత్మిక టచ్ ఉన్న ఈ సినిమాతో భారీ హిట్ అందుకోవాలని సుధీర్ బాబు ప్రయత్నిస్తున్నారు. ఈ సినిమాలో బాలీవుడ్ హీరోయిన్ సోనాక్షి సిన్హా కీలక పాత్ర పోషిస్తోంది. శివుడికి సంబంధించిన టైటిల్, సోనాక్షి కూడా ఉండడంతో ఇది తెలుగుతోపాటు హిందీలోనూ రూపొందిస్తున్నారు. ఇటీవల మేకర్స్ టీజర్ కూడా రిలీజ్ చేశారు. ఈ టీజర్ కు మంచి రెస్పాన్స్ వస్తోంది. దర్శకుడు వెంకట్ కళ్యాణ్ ఈ సినిమాను డివోషనల్ బ్యాక్ డ్రాప్ లో తెరకెక్కిస్తున్నారు. ఈ టైటిల్ తోనే ప్రేక్షకుల దృష్టి తమపై పడేలా చేసుకున్నారు. ఇక ఎలాగైనా ఈ సినిమాతో తన సత్తా చాటుకోవాలని సుధీర్ బాబు భావిస్తున్నారు. కెరీర్ లో ఇది టర్నింగ్ పాయింట్ కావాలని ఆయన అనుకుంటున్నారు. జటాధర లాంటి పవర్ఫుల్ టైటిల్ తో మళ్లీ సక్సెస్ ట్రాక్ ఎక్కాలని సుధీర్ బాబు ఫ్యాన్స్ కూడా కోరుకుంటున్నారు. మరోవైపు, నటుడు నిఖిల్ సిద్ధార్థ్ కు కూడా సాలిడ్ హిట్ అవసరం. ఆయన ఇప్పటికే కార్తికేయ సినిమాలతో ఇప్పటికే డివోషనల్ జానర్ టచ్ చేశారు. ముఖ్యంగా కార్తికేయ 2 సినిమాతో మాత్రం పాన్ఇండియా లెవెల్ లో క్రేజ్ దక్కించుకున్నారు. ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద వసూళ్ల సునామీ సృష్టించింది. ఇప్పుడు అదే జానర్ టచ్ ఉన్న స్వయంభు సినిమాతో రానున్నారు.

భరత్ కృష్ణమాచారి ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తున్నారు. ఇప్పటికే సినిమా నుంచి విడుదలైన పోస్టర్లు ప్రాజెక్ట్ పై అంచనాలు పెంచుతున్నాయి. గ్లింప్స్ చూస్తే, విజువల్స్ కు తొలి ప్రాధాన్యం ఇచ్చినట్లు కనిపిస్తుంది. చాలా గ్రాండ్ గా ఉన్నాయి. బాహుబలి, ఆర్ఆర్ఆర్ సినిమాలకు పని చేసిన సెంథిల్ ఈ చిత్రానికి సినిమాటోగ్రఫర్‌గా పని చేస్తున్నాడు. ఈ సినిమాకు నిఖిల్ చాలా కష్టపడుతున్నారు. ఆయన ఆశలన్నీ ఈ సినిమాపైనే పెట్టుకున్నారు. మరి హిట్ అవసరం ఉన్న ఇద్దరు తెలుగు హీరోలు డివోషనల్ సినిమాలతో ప్రేక్షకుల ముందుకు రానున్నారు. ఎవరు అంచనాలు అందుకోవడంలో సక్సెస్ అవుతారు. ఎవరు హిట్ ట్రాక్ ఎక్కుతారనేది చూడాలి.



### పిల్లల పుట్టినరోజులు..

# జెర్సీ..రోహిత్ కొత్త లంబోర్గిని కారు నంబరు




ఇంగ్లండ్ టూర్ ఉనంచి టీమ్ ఇండియా వన్డే కెప్టెన్ రోహిత్ శర్మ భారత్ కు తిరిగొచ్చాడు. అదేంటి..? రోహిత్ అసలు ఇంగ్లండ్ వెళ్లిన జట్టులోనే లేడు కదా..? టెస్టులకు గుడ్ బై కూడా చెప్పేశాడుగా... ఇంగ్లండ్ టూర్ ఏమిటి? అనుకుంటున్నారా? జట్టుతో లేకున్నా.. జట్టులో లేకున్నా రోహిత్ శర్మ మాత్రం ఎప్పుడూ వార్తల్లోనే ఉంటాడుగా..! అతడు ఇటీవల ఫ్యామిలీతో కలిసి ఇంగ్లండ్ వెళ్లాడు. మాంచెస్టర్ లో జరిగిన భారత్-ఇంగ్లండ్ టెస్టు మ్యాచ్ ను కూడా చూశాడు. కొద్ది రోజుల కిందట తిరిగి భారత్ కు వచ్చాడు. ప్రపంచ కప్ సాధించాక రోహిత్ గత ఏడాదే అంతర్జాతీయ టి20లకు గుడ్ బై చెప్పాడు. ఈ ఏడాది ఐపీఎల్ జరుగుతుండగా టెస్టులకూ రిటైర్మెంట్ ఇచ్చాడు. అతడు ఈ నిర్ణయం తీసుకోకున్నా.. టెస్టు జట్టు నుంచి తప్పించే ప్రమాదం ఉంది. దీంతో ముందుగానే తన టెస్టు కెరీర్ ను ముగించేశాడు. ఇక మిగిలింది వన్డేలు మాత్రమే. కెప్టెన్ గా 2023లో జరిగిన ప్రపంచ కప్ లో జట్టును ఫైనల్ చేర్చిన ఈ హిట్ మ్యాన్ ఇప్పటికీ వన్డే జట్టుకు కెప్టెన్ కూడా. ఆరు నెలల కిందట చాంపియన్స్ ట్రోఫీ సాధించి పెట్టిన రోహిత్ ను.. వచ్చే అక్టోబరులో ఆస్ట్రేలియా టూర్ లో కెప్టెన్ గా ఉంటాడా? అసలు ఆటగాడిగానైనా ఎంపిక చేస్తారా? అనేది చర్చనీయంగా మారింది.

కారణం.. తాజాగా రోహిత్ ఫిట్ నెస్ పై ప్రశ్నలు తలెత్తడమే. లండన్ నుంచి ముంబై విమానాశ్రయంలో దిగిన రోహిత్ పూర్తిగా షేప్ ఔట్ అయ్యాడు. పొట్ట పెరిగి.. ఓ అంతర్జాతీయ క్రికెటర్ అందులోనూ కెప్టెన్ స్థాయిలో అసలే లేడు. మరి సెలక్టర్లు ఏం నిర్ణయం తీసుకుంటారో చూడాలి. ఏ ప్లస్ గ్రేడ్ క్రికెటర్ గా ఏడాదికి రూ.7 కోట్లు బీసీసీఐ నుంచి అందుకునే రోహిత్ ఐపీఎల్, ఇతర అడ్వర్టయిజ్ మెంట్ల ద్వారా మరింత సంపాదిస్తున్నాడు. తాజాగా అతడు లగ్జరీ బ్రాండ్ లంబోర్గినికి చెందిన ఉరుస్ మోడల్ కారును కొన్నాడు. దీని నంబరు '3015'. సహజంగానే సెలబ్రిటీలు తమ లక్కీ నంబరు 9 రావాలని కోరుకుంటారు. 3015 అంకెలను కూడితే 9 వస్తోంది. ఇక రోహిత్ జెర్సీ నంబరు కూడా 45. దీంతో నెటిజన్లు అతడి కొత్త కారు నంబరు స్పెషల్ ఏమిటా? అని వెదుకులాట మొదలుపెట్టారు.

ఇక రోహిత్ కుమార్తె సమైరా పుట్టిన రోజు డిసెంబరు 30. కుమారుడు అహాన్ పుట్టిన రోజు నవంబరు 15. ఈ రెండు రోజులు కలిసొచ్చేలా రోహిత్ తన కారు నంబరును తీసుకున్నాడు. రోహిత్ పాత కారు నంబరు వచ్చేసి 264. ఇది వన్డేల్లో అతడి రికార్డు స్కోరు. ప్రపంచ రికార్డు కూడా. కొసమెరుపుః ఇంతకూ రోహిత్ కొన్ని లంబోర్గిని ఉరుస్ కారు ధర ఎంత ఉంటుందని అనుకుం టున్నారు..? జస్ట్ రూ. 4.57 కోట్లు.

# వన్డే ప్రపంచకప్ గెలుస్తాం

## -హర్మన్‌ప్రీత్, మంధాన ఆశాభావం-50రోజుల కౌంట్‌డౌన్ ప్రారంభం




**ముంబయి:** భారత్ వేదికగా జరిగే ఐసిసి మహిళల వన్డే ప్రపంచ కప్‌ను కైవసం చేసుకుంటామని కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్, వైస్ కెప్టెన్ స్మృతి మంధాన ఆశాభావం వ్యక్తం చేశారు. ముంబయిలో '50 రోజుల' కౌంట్‌డౌన్ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ఐసిసి అధ్యక్షుడు జై షా, బిసిసిఐ కార్యదర్శి దేవజిత్ సైకియా, మాజీ క్రికెటర్లు యువరాజ్ సింగ్, మిథాలీ రాజ్‌తో పాటు భారత మహిళా జట్టు కెప్టెన్ హర్మన్ ప్రీత్ కౌర్, వైస్ కెప్టెన్ స్మృతి మంధాన, రోడ్రిగ్స్, సంజోగ్ గుప్తా తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఈ ఏడాది జరిగే మహిళల వన్డే ప్రపంచకప్‌కు భారత్-శ్రీలంక సంయుక్తంగా ఆతిథ్యం ఇస్తున్నాయి. సెప్టెంబర్ 30 నుంచి వరల్డ్ కప్ పోటీలు ప్రారంభం కానున్నాయి. ఎనిమిది దేశాలు తలపడే వన్డే ప్రపంచకప్ ప్రారంభోత్సవం బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియం వేదికగా జరగనుంది. పెద్ద ఈవెంట్లు నిర్వహించేందుకు 'చిన్నస్వామి' స్టేడియానికి అనుమతి ఇచ్చే అవకాశా లు లేవని పోలీసు వర్గాలు పేర్కొంటున్న దృష్ట్యా.. ఒకవేళ అక్కడ సాధ్యం కాని పక్షంలో ప్రారంభో త్సవం ముంబయిలోని వాంఖడే మైదానంలో నిర్వహించాలని బిసిసిఐ ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. పాకిస్థాన్ మహిళా జట్టు విషయంలోనూ కఠిన ఆంక్షలు ఉండకపోవచ్చు. ఐసిసి టోర్నీ కావడంతో కేంద్ర ప్రభుత్వం కూడా అనుమతి ఇచ్చే అవకాశం ఉంది.

**ఈసారైనా ఆ లోటు తీరేనా?:** 1973 నుంచి మహిళల వన్డే ప్రపంచ కప్ జరుగుతోంది. ఇప్పటి వరకు 12 టైటిల్స్‌లో ఒక్క ట్రోఫీని కూడా భారత మహిళా జట్టు దక్కించుకో లేదు. 1978, 1997, 2013లో భారత్ మహిళల క్రికెట్ ప్రపంచకప్‌కు ఆతిథ్యం ఇచ్చింది. ఇది నాలుగోసారి. 2005, 2017లో ఫైనల్‌కు చేరినా ఆ రెండుసార్లూ నిరాశే ఎదురైంది. కానీ ఈసారి కెప్టెన్ హర్మన్ ప్రీత్, స్మృతి మంధాన, జెమీమా రోడ్రిగ్స్, దీప్తి శర్మపై భారీ అంచనాలే ఉన్నాయి. ఇంకా జట్టును బిసిసిఐ సెలక్షన్ కమిటీ ఎంపిక చేయలేదు. సెప్టెంబర్ 30న తొలి మ్యాచ్‌లో సహ ఆతిథ్య జట్టు శ్రీలంకతో టీమిండియా తలపడనుంది.

**సమిష్టిగా ఆడితే కప్ మనదే: యువరాజ్:** 'ఫిఫ్టీ డేస్ టు గో' అనే థీమ్‌తో జరిగిన కార్యక్రమంలో మాజీ ఆల్‌రౌండర్ యువరాజ్ సింగ్ తన విలువైన సందేశాన్ని ఇచ్చాడు. 'సమిష్టిగా ఆడి విజేతగా నిలవాలని సూచించాడు. యువరాజ్ అందుకు ఒక గోల్డెన్ రూట్ పాటించాలని చెప్పాడు. ఈ నిబంధనను గనుక పాటిస్తే కప్ మనదేనని కౌర్ బృందంలో ఆత్మవిశ్వాసాన్ని నింపండి. సొంతగడ్డపై వరల్డ్ కప్ లాంటి టోర్నీలు కొంతమేర ఒత్తిడిని పెంచుతాయి. కానీ, ప్రస్తుత భారత మహిళల జట్టు మంచి ఫామ్‌లో ఉంది. వరుసగా ఐదు సిరీస్‌లు గెలుపొంది ఫుల్‌జోష్‌తో వరల్డ్ కప్ వేటకు సిద్ధమవుతోంది. 'చరిత్ర సృష్టించే అవకాశం రావడం నిజంగా గొప్ప విషయం. అలా అనీ తొలి మ్యాచ్ నుంచే అది సాధ్యం అవుతుందని కాదు. కాబట్టి.. మేమే విజేతలం అని మీరు గట్టిగా నమ్మాలి. జట్టు మొత్తంలో ఆ భావన ఉండాలి అని తెలిపాడు.. అభిమానులు ఎల్లప్పుడూ ఫోర్లు, సిక్సర్లు లేదంటే వికెట్లు పడాలని కోరుకుంటారు. క్రికెట్ అంటే అదే కదా. వరల్డ్ కప్ గెలవాలంటే మానసిక దృక్పథం కూడా ముఖ్యమే. తొలి మ్యాచ్ నుంచి ఫైనల్ వరకూ ఒకేలా ఉండాలి' అని యువరాజ్ తన ప్రసంగాన్ని ముగించాడు.

## ప్రధానమంత్రిని మర్యాదపూర్వకంగా కలిసిన కర్నూలు ఎంపీ



**కర్నూలు - సూర్య వాస్తవం, ఆగస్టు 11:** న్యూఢిల్లీలో సోమవారం నాడు కేంద్ర మంత్రులు రామ్మోహన్ నాయుడు, డా.చంద్రశేఖర్ పెమ్మసాని , సహచర ఎంపీలతో కలిసి అనంతపురం పార్లమెంట్ సభ్యులు బస్తీపాటి నాగరాజు భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఆపరేషన్ సింధూర్ విజయవంతంగా పూర్తయిన సందర్భంగా ప్రధాన మంత్రికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ ఆపరేషన్ మన దేశ సైనికుల ధైర్యసాహసాలకు నిలువెత్తు నిదర్శనమని, మన జవాన్ల సేవా స్ఫూర్తి ఎల్లప్పుడూ భారత జాతికి గర్వకారణమని పార్లమెంట్ సభ్యులు పంచాలింగల నాగరాజు,అంబిక లక్ష్మీనారాయణ తెలిపారు.

## అధైర్యపడకండి అండగా ఉంటాం



**రాప్తాడు - సూర్య వాస్తవం, ఆగస్టు 11:** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులకు కార్యకర్తలకు ఏ సమస్య వచ్చినా అండగా ఉంటానని రాప్తాడు మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి తెలిపారు. ఆత్మకూరు మండలాని చెందిన వైసిపి సీనియర్ నాయకుడు వార్డ్ మెంబర్ పెద్దన్న గుండెపోటుతో మరణించారు. ఆరోజు ఫోన్ ద్వారా కుటుంబ సభ్యులకు సంతాపం తెలియజేశారు. సోమవారం మృతుని గ్రామానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కుటుంబానికి అన్ని విధాలుగా ఆర్థికంగా సహాయ సహకారాలు అందిస్తూ అండగా ఉంటానని తెలియజేశారు. అలాగే సీనియర్ నాయకులు ఆవుల ఈశ్వర్ రెడ్డి అనారోగ్యంతో బాధపడటంతో ప్రకాష్ రెడ్డి పరామర్శించి ధైర్యం చెప్పారు. వైద్య ఖర్చుల కోసం కుటుంబ పోషణ కోసం ఆర్థికంగా సహాయం చేస్తానని తెలియజేశారు.

## మాజీ ఎమ్మెల్యే చెంచు రెడ్డి మృతి బాధాకరం

**- మాజీ శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి**
**- రాష్ట్ర వైయస్సార్ పార్టీ సంయుక్త కార్యదర్శి షేక్ సిరాజ్ భాషా**



**నాయుడుపేట- సూర్య వాస్తవం, ఆగస్టు 11:** తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి మాజీ ఎమ్మెల్యే తాటిపర్తి చెంచు రెడ్డి తిరుపతి సిమ్స్ హాస్పిటల్ లో అనారోగ్యంతో బాధపడుతూ సోమవారం సాయంత్రం మృతి చెందారు. ఆయన మృతి చెందటం చాలా బాధాకరమని. మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి. ఓ ప్రకటనలో పేర్కొన్నారు. లిచెంచు రెడ్డి దశాబ్దాల కాలం క్షేత్రస్థాయిలో ప్రజలకు సేవ అందించిన నాయకుడని తెలిపారు. ఆయన ఆత్మకు శాంతి చేకూర్చాలని దేవున్ని ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ నాన్నని శ్రీ కాళహస్తి మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి.రాష్ట్ర వైయస్సార్ పార్టీ సంయుక్త కార్యదర్శి షేక్ సిరాజ్ భాషా తెలిపినట్లు సమాచారం.

## అస్ర ఆసుపత్రి దాడి కేసులో నిందితుల అరెస్టు

**- దౌర్జన్యం చేస్తే కఠిన చర్యలు తప్పవు**
**- రెండవ పట్టణ సిఐ శ్రీకాంత్**

**అనంతపురం క్రైం -సూర్య వాస్తవం, ఆగస్టు 11:** అనంతపురం పట్టణం లోని స్థానిక సాయి నగర్ పరిధిలోని అస్ర కంటి ఆసుపత్రి పై జరిగిన దాడి కేసులో ఐదుగురు నిందితులను అరెస్టు చేసినట్లు అనంతపురం రెండవ పట్టణ సీఐ శ్రీకాంత్ తెలిపారు. ఈ మేరకు సోమవారం నాడు ఆయన మీడియాతో మాట్లాడుతూ.... శ్రీ సత్య సాయి జిల్లాకు చెందిన శ్రీశైలం శివ శంకర్, గండ్లూరి వెంకటరమణ,మురికి పృథ్వీ, బండారు అనిల్ కుమార్,అది ఆంధ్ర మారుతి... 9వ తేదీ సాయి నగర్ లోని అస్ర కంటి ఆసుపత్రి పై దాడి చేశారని సోమవారం నాడు అదుపులో తీసుకొని అరెస్ట్ చేసామని తెలిపారు. అనంతరం వీరిని కోర్టులో హాజరుపరచి రిమాండ్‌కు తరలించారు అని తెలిపారు.ఎవరైనా సరే అక్రమంగా దౌర్జన్యం చేసి శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవనీ సీఐ హెచ్చరించారు.

# ఆర్డీటీ ఎఫ్‌సీఆర్‌ఏను రెన్యువల్ చేయాలి

**- హోంమంత్రి అమిత్ షాకు విజ్ఞప్తి చేశాం**
**- అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ వెల్లడి**
**- జిల్లా ఎమ్మెల్యేలు, ఎంపీలతో కలిసి అమిత్‌షాతో సమావేశం**
**- ఆర్డీటీపై కొన్ని వేల కుటుంబాలు ఆధారపడ్డాయన్న ఎమ్మెల్యే దగ్గుపాటి**



**అనంతపురం క్రైం - సూర్య వాస్తవం, ఆగస్టు 11:** అనంతపురం జిల్లాలో గత ఐదున్నర దశాబ్దాలుగా ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్న ఆర్డిటీ సంస్థకు ఎఫ్.సి.ఆర్.ఏ రెన్యువల్ చేయాలని కేంద్ర హోం మంత్రి అమిత్ షాకు విజ్ఞప్తి చేసినట్లు అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. జిల్లాకు చెందిన ఎంపీలు బీకే పార్థ సారథి, అంబికా లక్ష్మీనారాయణ, ప్రభుత్వ విప్, రాయదుర్గం కాలువ శ్రీనివాసులు, ఎమ్మెల్యేలు పరిటాల సునీత, ఎమ్మెస్ రాజు, అమిలినేని సురేంద్రబాబు, ధర్మవరం టిడిపి ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్, టిడిపి ఎంపీలతో కలిసి ఆయన ఆదివారం రోజు ఢిల్లీకి వెళ్లారు. సోమవారం కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు, పార్లమెంట్ వ్యవహారాల ఇన్చార్జ్ లావు శ్రీకృష్ణదే వరాయలుతో కలసి హెూం మంత్రి అమిత్ షాను కలిశారు. జిల్లాలో ఆర్డిటీ అందిస్తున్న సేవా కార్యక్రమాల్లో గురించి ఎమ్మెల్యేలు, ఎంపీలు వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ ఆర్డిటి కోసం ఏపీలో ఉన్న



ఎంపీలు, జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు కలిసి కేంద్ర హెూం మంత్రి అమిత్ షాకు అన్ని అంశాలు వివరించామన్నారు. ఆర్డిటి లాంటి సంస్థ లేకుండా జిల్లాని ఊహించలేమని ఆయన అభిప్రాయపడ్డారు. విదేశీ విరాళాల ఆధారంగానే ఆర్డిటి సంస్థ నడుస్తోందని.. ఇలాంటి సమయంలో నిధులు ఆగిపోతే సేవా కార్యక్రమాలు కూడా ఉండవన్నారు.

కొన్ని వేల కుటుంబాలు ఈ సంస్థపై ఆధారపడి ఉన్నాయని దగ్గుపాటి అన్నారు. గతంలో ముఖ్యమంత్రి చంద్రబాబు కూడా ఈ అంశం గురించి కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడారన్నారు. త్వరలోనే దీనికి సంబంధించి సానుకూల నిర్ణయం వెలువడే అవకాశం ఉందని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు.

## దొంగ దొంగ.. ఆమ్మో.. దొంగ..

**- గుర్రప్పతోటలో ఆయిల్ దొంగ**
**- లారీల వద్ద నుండి ఆయిల్ దొంగతనం**






**పెళ్లకూరు-సూర్య వాస్తవం, ఆగస్టు 11:** మండలం గుర్రప్ప తోటలో ఒక వ్యక్తి దొంగతనంగా ఆయిల్ కుంభకోణానికి తెరలేపాడు. తక్కువ రేటుకు డీజిల్ అమ్మే విధంగా లారీ డ్రైవర్లను ప్రోత్సహిస్తూ.. అధిక లాభాలను గడిస్తున్నాడు. నేరమని తెలిసినా.. నాకేమీలే... ఇది యాపారం అంటాడంట ఆయన తిరుపతిజిల్లా పెళ్లకూరు మండలం గుర్రప్ప తోటలో.. గ్రామంలో వ్యక్తి రోడ్డు పక్కన ఒక కిరాణా దుకాణాన్ని నిర్వహిస్తున్నాడు. అంతేకాదు ఆ దుకాణంతోపాటు.. నిత్యం రవాణా చేసే లారీలలో ఆయిల్ దొంగ తనానికి పాల్పడుతున్నాడు సదరు వ్యక్తి... వాహన డ్రైవర్లకు అధిక డబ్బు ఆశ చూపి... వారి వద్ద నుండి డీజిల్ లాగేసుకుంటూ... ఎక్కువ మొత్తంలో బయట అమ్ముకుంటున్నాడు... నేరమని తెలిసినా..నాకేమన్నట్లు.. వ్యవహరిస్తూ.. ఇది కూడా ఒక యాపారమే అంటున్నాడాంట ఆయన ఆయన యాపారమేమిటో తనిఖీలు నిర్వహించి.. ఒక కొలిక్కి తేవాలని గుర్రపు తోట గ్రామస్తులు సంబంధిత అధికారులకు విన్నవించుకుంటున్నారు.


## పోలీస్ గ్రీవెన్స్ కార్యక్రమానికి 74 వినతులు

**అనంతపురం క్రైం - సూర్య వాస్తవం, ఆగస్టు 11:** లిజిల్లా ఎస్పీ పి.జగదీష్ సోమవారం నాడు స్థానిక పోలీసు కాన్ఫరెన్స్ హాలులో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రజల నుండీ 74 పిటీషన్లు స్వీకరించారు. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ఫిర్యాదుదారుల నుండి అర్జీలను స్వీకరించారు. అర్జీదారులతో ముఖాముఖి మాట్లాడి సమస్యలను అడిగి తెలుసు కున్నారు. వారి ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించి వాటికి పరిష్కారం చూపారు. కుటుంబ కలహాలు, భర్త, అత్తారింటి వేధింపులు, భూ-ఆస్థి వివాదాలు, రస్తా తగాదాలు, తదితర సమస్యలపై ఫిర్యాదుదారులు స్వేచ్ఛగా విన్నవించుకున్నారు. వారి సమస్యలపై సంబంధిత పోలీసు అధికారులతో జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు. ఫిర్యాదు అంశాలను పరిశీలించాలని...వాటి పూర్వాపరాలను విచారణ చేసి, ఫిర్యాదు అంశాలు వాస్తవాలైనట్లయితే చట్ట పరిధిలో తక్షణ చర్యలు చేపట్టాలన్నారు. సదరు పిటీషన్లపై తీసుకున్న చర్యలకు సంబంధించిన నివేదికను జిల్లా పోలీసు పోలీసు కార్యాలయానికి పంపాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎస్పీతో పాటు మహిళా విభాగం డీఎస్పీ మహబూబ్ బాషా, తదితరులు పాల్గొన్నారు.





## పోలీస్ ఉన్నతాధికారిపై ఏపీహెచ్‌ఆర్‌సీకి బోర్వెల్ నాగిరెడ్డి ఫిర్యాదు



SR NO: 1249/2025

BEFORE THE HON'BLE ANDHRA PRADESH STATE HUMAN RIGHTS COMMISSION AT KURNOOL

S.R / HRC No. / 2025

ANDHRA PRADESH STATE HUMAN RIGHTS COMMISSION INWARD 06 AUG 2025 KURNOOL

Dabbati Nagireddy, S/o.D.Sivareddy,
Aged about 30 years, Hindu, Agriculture & Business,
R/o. Bommakka Village, Rayadurgam Mandalam,
Ananthapuram District, Andhra Pradesh State. ... Complainant

-Versus-

1. Mr.Jayanayak,
The Circle Inspector,
Rayadurgam Town Police Station,
Rayaduram Town & Mandal
Ananthapuram District.

2. The Superintendent of Police of Ananthapur District,
Office of Superindindent of Police,
Ananthapur, Ananthapur District,

3. The District Magistrate & Collector,
Office of Ananthapur Collectorate Complex,
Ananthapur, Ananathapur District.

4. The Deputy Inspector of General of Ananthapur Region,
# 9-215, Gulzarpet, Anathapur, Andhrapradesh-515001.

5. The Director General of Police for the State of Andhrapradesh,
# CHWV+H8m, Mangalagiri, Amaravathi,
Andhra Pradesh. – 522502

6. The Cheif Secretary,Government of Andhra Pradesh 1st Block,
1st Floor, Interim Government Complex,
A.P Secretariat Office, Velagapudi
Amaravathi, A.P.– 522503, Email ID : cs@ap.gov.in- - - Respondents

D. Nagi Reddy



**రాయదుర్గం - సూర్య వాస్తవం, ఆగస్టు 7:** రాయదుర్గం పట్టణ పోలీస్ ఉన్నత అధికారి వేధింపులకు పాల్పడుతున్నారని వారిపై చర్యలు తీసుకోవాలని రాయదుర్గం మండలానికి చెందిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు బోర్వెల్ నాగిరెడ్డి ఏపి హెచ్ఆర్సికి ఫిర్యాదు చేశారు.ఇంతకుముందే అనంతపురం జిల్లా ఎస్పీ, డిఐజి, డీజీపీ, చీఫ్ సెక్రటరీకి ఫిర్యాదు చేసిన వారిపై ఇంతవరకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మానవ హక్కుల సంఘానికి ఫిర్యాదు చేశానన్నారు. తనపై కరకాల తప్పుడు కేసుల్లో ఇరికిస్తూ... భారీగా డబ్బులు డిమాండ్ చేస్తూ... కానిస్టేబుళ్ళను ఇంటికి పంపించి పోలీస్ స్టేషన్ కు పిలిపించడం వంటి వేధింపులకు గురి చేశారని . గత మూడు సంవత్సరాల క్రితం తనపై దాడి చేసిన వారిపై తాను ఫిర్యాదు చేసి ఉండగా వారిని పోలీస్ స్టేషన్ కు పిలిపించుకుని వారి ద్వారా సదరు మూడు క్రితం నేనే వారిపైన దాడి చేసినట్టు తప్పుడు ఫిర్యాదును తీసుకుని తనపై ఇంకొక తప్పుడు కేసు నమోదు చేసినట్లు తెలియజేశారు. వేధింపులు భరించలేక ఊరు వదిలి కర్ణాటక కు బళ్ళారికి వలసపోయానని అయినా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం వదిలేసి పక్క రాష్ట్రంలో బ్రతుకుతున్నప్పటికీ కూడా పోలీస్ ఉన్నత అధికారి తన పై రకరకాలుగా వేధింపులకు పాల్పడుతున్నారని అతని వేదింపుల నుంచి తనను, తన కుటుంబాన్ని కాపాడాలని వేధింపులకు పాల్పడుతున్న అధికారి పై చర్యలు తీసుకోవాలని రాష్ట్రవ్యాప్తంగా సంబంధించిన అధికారులకు ఫిర్యాదు ద్వారా వేడుకున్నప్పటికీ ఇంతవరకు ఎలాంటి చర్యలు కూడా తీసుకోకపోవడంతో ఇక గత్యంతరం లేక ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మానవ హక్కుల సంఘం ఆశ్రయించినట్టు నాగిరెడ్డి తెలియజేశారు. ఆంధ్రప్రదేశ్ మానవ హక్కుల సంఘం తన ఫిర్యాదును S.R.No.HRC1249/2025 గా నమోదు చేసుకుందని తెలియజేశారు. తనకు న్యాయం జరుగుతుందని ఆశిస్తున్నట్లు తెలియజేశారు. త్వరలో అవసరమైతే ఢిల్లీలో ఉన్న జాతీయ మానవ హక్కుల సంఘానికి కూడా ఫిర్యాదు చేస్తామని ఆయన తెలియజేశారు.

## ఎస్ఐగా నాగప్ప బాధ్యతల స్వీకరణ




**గుత్తి - సూర్య వాస్తవం, ఆగస్టు 11 :** గుత్తి పట్టణం రెండో నూతన ఎస్ఐగా ఏ.నాగప్ప సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ముందుగా సీఐ వెంకటేశ్వర్లను, ఎస్ఐను రేష్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం నాగప్ప మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉండి శాంతి భద్రతలను పరిరక్షిం చేందుకు కృషి చేస్తానని తెలిపారు. పోలీస్ స్టేషన్ సిబ్బంది నూతన ఎస్ఐకి స్వాగతం పలికారు.

PRINTED AND PUBLISHED OWNED BY MOGAL IRSHAD BAIG, ON BEHALF OF IRS PUBLICATIONS , 13-2-819-2 RAMBOW RESIDENCE , RTC BUS STAND ROAD, SRINIVASA NAGAR, ANANTAPURAM, ANDHRAPRADESH-515001, VIJ. ADDRESS : SHEETAL APARTMENT, TF2 DR NO : 30-2-15/IE VIJAYAWADA-10, EDITOR : M.IRSHAD BAIG, CELL : 918500425222 ( ASSOCIATE EDITOR -N.ARIF ALI )